జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 18, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## పథకాల అమలుపై జిల్లాల వారీగా రేటింగ్

- ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి కనిపించాలి
- పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి.... అమలులో అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు
- ప్రజలే ఫస్ట్ అనే విధానం కోసం అన్ని వ్యవస్థలు పనిచేయాలి
- ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ...వారానికి నాలుగు శాఖలపై సమీక్ష
- పర్సెప్షన్ ట్రాకింగ్ సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి:** ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు.

ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని... అప్పుడే ప్రభుత్వానికి కూడా

మిగతా.. 9లో

## జగన్నాథ రథచక్రాల కింద కమ్మ, కాపు నేతలు





- వైసీపీ కమ్మ, కాపులను ఇరికించిన జగన్
- దళిత నాయకులదీ అదే విషాదం
- బాబు,లోకేష్, టీడీపీని వైసీపీ కమ్మనేతలతో తిట్టించిన వైసీపీ నాయకత్వం
- పవన్, కన్నాపై వైసీపీ కాపు నేతలతో తిట్టించిన జగన్
- మేఘా, షిర్డి సాయి వంటి రెడ్డి కంపెనీలకు మాత్రం వేల కోట్ల కాంట్రాక్టులు
- రెడ్లకు సలహాదారు, సబ్ కాంట్రాక్టు పనులు
- టీడీపీ-జనసేనపై దాడిలో రెడ్లను మినహాయించిన జగన్ తెలివి
- విపక్షంలో అందుకు ఫలితం అనుభవిస్తున్న వైసీపీ కమ్మ, కాపు, దళిత నేతలు
- ఇప్పుడు కమ్మ నేత వంశీ అరెస్టు, తలశిల, దేవినేని అవినాష్‌పై కేసులు
- కాపు నేత పేర్ని నాని కుటుంబంపై కేసులు, చిక్కుల్లో అంబటి రాంబాబు
- దళిత నేత నందిగం సురేష్ జైలుపాలు -జగన్ జైలుకు వెళ్లి పరామర్శల రాజకీయం
- సోషల్‌మీడియాలో కులసంఘాల విమర్శల వర్షం
- **నేడు వంశీని పరామర్శించేందుకు జైలుకు వెళ్లనున్న జగన్**

( మార్తి సుబ్రహ్మణ్యం)

**"వివిధ కేసులపై అరెస్టయి విజయవాడ జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కమ్మ నాయకుడు వల్లభనేని వంశీని పరామర్శించేందుకు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధమవుతున్నారు"**

**– ఇదీ తాజాగా మీడియా, సోషల్‌మీడియాలో వచ్చిన ప్రకటన.**

బాగానే ఉంది. చూసిన వారికి జగన్నాయకుడికి తన పార్టీ నాయకుడంతే ఎంత అభిమానం? ముఖ్యంగా కమ్మవారిపై ఎంత మమకారం? కమ్మ వారిని జగన్ వేధించారని జగనన్నపై అనవసరంగా దుష్ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు చూడండి. వంశీని చూసేందుకు జైలుకు వెళుతున్నారు. ఆయన భార్యకు ఫోన్ చేసి నేనున్నా భయపడవద్దని ధైర్యం చెప్పిన జగన్ కమ్మ వ్యతిరేకి ఎలా అవుతారు? కమ్మవారిపై ఎంత అభిమానం లేకపోతే జగన్మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లి వంశీని పరామర్శిస్తారు? అన్న సందేహం ఆ దశ్యాలు చూడబోయే వారికి రాక తప్పదు. అసలు అలాంటి భావన కల్పించి, కమ్మ వర్గానికి చేరువయేందుకే జగనన్న జైలుకు వెళుతున్నారా? అన్నది మరికొందరి అనుమానం.

మహానాడు ఫోకస్

ఎందుకంటే అధికారంలో ఉన్నప్పుడు కులరాజకీయా లను విజయవంతంగా అమలు చేసిన జగన్ వ్యూహానికి, ఇప్పుడు అదే కులాలకు చెందిన నేతలు ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ-జనసేనకు చెందిన కమ్మ-కాపు నేతలను.. వైసీపీలోని అదే కమ్మ-కాపు నేతలతో తిట్టించిన ఫలితం, ఇప్పుడు వైసీపీలోని కమ్మ-కాపు-దళిత నేతలు అనుభవంచాల్సిన దుస్థితి. కమ్మ నేతల్లో వంశీ, కొడాలి.. తలశిల రఘురాం, దేవినేని అవినాష్.. కాపుల్లో పేర్ని నాని, అంబటి రాంబాబు.. దళితులలో నందిగం సురేష్ , బీసీల్లో జోగి రమేష్ ఎక్సెట్రా.

మరి రెడ్లేమయ్యారు? ఏమయ్యారంటే.. మేఘా కృష్ణారెడ్డి, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ విశ్వేశ్వరరెడ్డికి వేలకోట్ల కాంట్రాక్టులు ధారాదత్తం చేశారు. అవసరం ఉన్నా, లేకపోయినా అన్ని కాంట్రాక్టులు-టెండర్లు వారికే పువ్వుల్లో పెట్టి అప్పగించారు. ఇసుక, లిక్కరు దందాను రెడ్లకే అప్పగించారు. లెక్కలేనంతమంది కాంట్రాక్టర్లకు సబ్ కాంట్రాక్టులు ఇచ్చారు. సలహాదారు పోస్టులిచ్చారు. డబ్బులొచ్చే స్థానాలన్నింటిలోనూ 'రెడ్డి'కార్పెట్ వేశారు.

సరే.. కూటమి జమానాలోనూ అదే మేఘా, అదే షిర్డి సాయికంపెనీలు మీసం మెలేసి మరీచక్రం తిప్పు తున్నాయి. వాటికి జగన్ జమానాలో చేయి అందించి కాంట్రాక్టులు కట్టబెట్టించిన డీల్‌మేకర్ అయిన 'పెద్దాఫీసరు'కు, సీనియర్లను కూడా కాదని, సర్కారులో

మిగతా.. 2లో

## రాహుల్ గాంధీ అసలు పేరు రాహుల్ ఖాన్

- రాహుల్ గాంధీ ఇల్లీగల్‌గా కన్వర్టెడ్ గాంధీ
- చాలామంది రెడ్డి కులస్తులు.. రెడ్డి గాండ్ల అని పేరు పెట్టుకుని బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నరు
- దీనికి సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి
- మోదీ కులం గాండ్ల
- బీసీ రిజర్వేషన్లు అమలైనప్పుడు గాండ్ల కులం బీసీ జాబితాలోనే ఉంది
- రేవంత్ పుణ్యమా అంటూ తెలంగాణ రాజకీయాల్లో సబ్జెక్ట్ కంటే సొల్లు రాజకీయాలు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్:** నరేంద్ర మోదీ ఒక విశ్వగురువుగా, యుగపురుషుడుగా ఉన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించడం తగదు. మోతీలాల్ ఓరా పూర్వీకులు ముస్లింలు. వారు హిందూ మతాన్ని స్వీకరించారు. ఇందిరా గాంధీ గారి భర్త అసలు పేరు ఫిరోజ్ ఖాన్. ఆయన పిల్లలు రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ తన పేరును రాజీవ్ ఖాన్ అని పెట్టుకోవాలి. రాహుల్ గాంధీ అసలు పేరు రాహుల్ ఖాన్, కానీ గాంధీ అనే పేరు ఉపయోగిస్తున్నారు. నెహ్రూ కుటుంబానికి, రాహుల్ గాంధీ కి... గాంధీ అనే పేరు ఎలా వచ్చింది..?

రాహుల్ గాంధీ ఇల్లీగల్‌గా కన్వర్టెడ్ గాంధీ. రామాయణంలో మారీచుడు అనే రాక్షసుడు రూపాలు మార్చి మారలేని రూపంలోకి మారాడు. ఈరోజు సోనియా, రాహుల్ గాంధీ కుటుంబం కులాలు, మతాలు, పేర్లు మార్చుకుంటూ వస్తున్నారు. రానురాను భారతదేశాన్ని హిందూ మైనారిటీ రాష్ట్రంగా మార్చడానికి కంకణం కట్టుకున్నారు. సోనియా గాంధీ కుటుంబం మతాలు, కులాలు, పేర్లు మారుస్తూ వస్తోంది. వారి అసలు లక్ష్యం భారత్‌ను హిందూ మైనారిటీ దేశంగా

మిగతా.. 5లో



## రేవంత్ ఆడుతున్నది తొండి మ్యాచులు


- నీ మాటల్లో తొండి, హామీల అమల్లో తొండి. కానీ కలెక్షన్లలో మాత్రం 2020
- కేసీఆర్ టెస్టు, వన్ డే, 2020 ఏదైనా అద్భుతంగా ఆడుతడు
- డిసెంబర్ 9, 2009 ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ దీక్ష ఫలితం
- ఆయన దీక్ష చేయకుంటే ఈనాడు తెలంగాణ ప్రకటన వచ్చేదా?
- తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్:** కేసీఆర్ జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ పండుగ దినం. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక నాయకుడు కాదు, నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం. కేసీఆర్ 1954లో పుట్టారు. ఆయన పుట్టిన రెండేళ్లకే ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ. 1969లో మలి దశ తెలంగాణ ఉద్యమం వచ్చిన నాడు కేసీఆర్ వయస్సు 16 ఏండ్లు. 16 ఏండ్లలోనే జై తెలంగాణ అంటూ ఉద్యమంలో పాల్గొన్నడు.

కేసీఆర్ సహా తెలంగాణ వాదులు ఇష్టం ఉన్నా లేకున్నా ఆంధ్ర పాలకుల పార్టీల్లో పని చేశారు. కేసీఆర్ కూడా తెలుగుదేశంలో పని చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రశ్నిస్తూ వచ్చారు. అన్ని భరించారు. తెలంగాణ బాగు పడాలంటే రాష్ట్ర ఏర్పాటు తప్ప మరొక దారి లేదని బయటికి వచ్చారు. కరెంట్ బిల్లులు పెంచితే తెలంగాణ ప్రజలకు ఉరితాడు అయిదని చెప్పిండు. వందలు, వేల గంటల మేథోమదనం తర్వాత తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారు.

ఎవరు జై తెలంగాణ అన్నా పదవి కోసమే అని నాడు అపవాదు ఉండేది. 1969 నుంచి 2001 మధ్య అనేక మంది జై తెలంగాణ అని ఉద్యమం ప్రారంభించి, పదవి రాగానే మధ్యలో వదిలి పెట్టారు. దాని వల్ల ప్రజల్లో అపనమ్మకం కలిగింది. ఆ అపవాదును తొలగించడానికి

మిగతా.. 9లో



## సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది కీలకపాత్ర

- దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు... అభివృద్ధికి ఆదాయ వనరులు
- దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజానిది ప్రత్యేకపాత్ర
- దేవాలయాల్లో అన్నదానాన్ని ప్రవేశపెట్టింది ఎన్టీఆరే
- ఆలయాల అభివృద్ధికి రూ.134 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నాం
- దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- తిరుపతిలో అంతర్జాతీయ ఆలయాల సదస్సులో పాల్గొన్న సీఎం

**తిరుపతి:** మన సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించడంలో దేవాలయాలపాత్ర చాలా ప్రధానమైనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా.. అభివృద్ధికి ఆదాయ వనరులుగా ఉంటున్నాయని తెలిపారు. తిరుపతిలో అంతర్జాతీయ ఆలయాల సదస్సులో సోమవారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

దేవాలయ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడం, వాటికి సాధికారత

మిగతా.. 2లో

## ఏపీపై కేంద్రానికి ఫిర్యాదు చేయండి

- నీటి తరలింపులో ఏపీది ఏకపక్షం
- టెలీమెట్రీ విధానమే దీనికి పరిష్కారం
- దీనిపై కేంద్రం వద్ద వాదించండి
- ఇరిగేషన్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు.

అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి

మిగతా.. 10లో

## జగన్.. నీకు సిగ్గుందా?

- వంశీ ఒక దుర్మార్గుడు, నికృష్టుడు
- ఒక క్రిమినల్‌ను జైలుకెళ్లి కలుస్తావా?
- దళితులను ఊచకోత కోసిన వంశీని జైలుకు వెళ్లి పరామర్శిస్తావా?
- ముద్దాయిలన్నా, జైలన్నా జగన్ కు ఎందుకంత ప్రేమ?
- రామకృష్ణారెడ్డి, విజయపాల్, బోరుగడ్డ అనిల్ లాంటివారిని జగన్ ఎందుకు పరామర్శించలేదు?
- మహిళలు, దళితులకు నువ్విచ్చే సందేశం ఏమిటి?
- నీ పులివెందులలో దళితురాలిపై దాడి జరిగితే ఎందుకు వెళ్లలేదు?
- వైసీపీ అధినేత జగన్‌పై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫైర్



**మంగళగిరి:** దుర్మార్గుడు, నికృష్టుడు, దళితులను ఊచకోత కోసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు వెళుతున్న

మిగతా.. 2లో





03 ప్రజాస్వామ్యాన్ని మీరే కాపాడాలి మేడమ్



03 ఆసుపత్రుల్లో సరిపడా ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్లు



03 అర్హులందరికీ రేషన్ కార్డులు



03 5 సంస్థలు... 2 వేల కోట్ల పెట్టుబడులు



03 ఆవిర్భావ దినోత్సవానికి జనసేన భారీ సన్నాహాలు

జనం గుండె చప్పుడు
మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 18, ఫిబ్రవరి 2025||

# బంగారు గనిలో భారీ ప్రమాదం

● కొండచరియలు విరిగిపడి 48మంది దుర్మరణం!

(వాసు)

పశ్చిమ ఆఫ్రికా దేశం మాలిలో మరో ఘోర ప్రమాదం జరిగింది. తూర్పు మాలిలోని ఉన్న ఓ బంగారు గని కుప్పకూలింది. ఈ ఘటనలో 42మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల కోసం అన్వేషణ కొనసాగుతోందని పర్యావరణ సంస్థ అధికారి ఒకరు తెలిపారు. నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదం.

ఆఫ్రికాలో బంగారం ఉత్పత్తి చేసే ప్రధాన దేశాలలో మాలి ఒకటి. ఇక్కడి గనులలో ఇటువంటి ప్రమాదాలు తరచుగా జరుగుతాయి. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గని



కూలిపోవడంతో 48 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం.

స్థానిక అధికారులు ఈ సంఘటనను ధృవీకరించగా, కెనిబా గోల్డ్ మైనర్స్ అసోసియేషన్ మృతుల సంఖ్య 48గా పేర్కొంది. బాధితుల కోసం అన్వేషణ కొనసాగుతోందని పర్యావరణ సంస్థ అధికారి తెలిపారు.

# జగన్.. నీకు సిగ్గుందా?

మొదటి పేజీ తరువాయి..

జగన్.. నీకు సిగ్గుందా? అలాటి క్రిమినల్స్‌ను పరామర్శించడం ద్వారా మహిళలు, దళితులకు నువ్వు ఏం సందేశం ఇస్తున్నావో చెప్పు. కనీసం వెళ్లడానికయినా సిగ్గుండాలి.అనేక కేసుల్లో ముద్దాయి, అసాంఘిక శక్తిగా పేరుగాంచి, దళితులను ఊచకోత కోసి, మహిళల వ్యక్తిత్వ హననం చేసిన "వంశీ"ని జైల్లో పరామర్శకు జగన్ వెళ్లడం అభ్యంతరకరం, విడ్డూరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

జగన్ ఐదేళ్ల పాలన అరాచక, అప్రజాస్వామిక, దౌర్జన్యపూరిత, రాక్షస పాలన. ముద్దాయి వల్లభనేని వంశీని పరామర్శించడానికి జగన్ పడుతున్న తపన, చూపిస్తున్న ప్రేమ వెనుక మతలబేంటో? అర్థం కావడంలేదు. వంశీ అన్నెం, పున్నెం ఎరగడు, నిజాయితీపరుడు, సచ్చీలుడు, చీమకుకూడా హాని తలపెట్టడు, పరస్త్రీలను, దళితులను గౌరవిస్తాడు, భూ కబ్జాలు చేయడు, దొంగ పట్టాలు సృష్టించడు, పట్టిసీమ మట్టి కొట్టేయడు, దళితులను హింసించడు, అత్యంత నిజాయితీపరుడు అనే భావన జగన్ లో ఉన్నట్లుంది.

పట్టిసీమ గట్టు మట్టిని కొల్లగొట్టిన వంశీని పరామర్శించేందుకు వెళ్లడానికి ఎవరైనా ఆలోచించాలి. జగన్ పట్ల దళితులు ఆగ్రహావేశాలతో ఉన్నారనే విషయం జగన్ మరచిపోరాదు. పులివెందులకు చెందిన నాగమ్మ అనే దళితురాలు అత్యాచారానికి గురైతే పరామర్శకు వెళ్లని జగన్.. దుర్మార్గుడు, నికృష్టుడు వంశీని పరామర్శించడానికి వెళ్లడం ఆశ్చర్యంగా ఉంది.

అత్యాచారానికి గురైన నాగమ్మ పరామర్శకు వెళ్లిన ప్రస్తుత హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే ఎంఎస్ రాజులపై ఎస్సీ, ఎస్టీ యాక్టు పెట్టించింది జగన్ గాదా? దళిత రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విజయపాల్.. జగన్ కోసం అరెస్టు అయితే ఆయనను పలకరించడానికి వెళ్లలేదెందుకు? బోరుగడ్డ అనిల్ అనే దళితుడిని పరామర్శించడానికి వెళ్లకపోవడానికి కారణం అతను దళితుడనా?

సొంత తల్లిని ఏడించినవాడివి, చెల్లిని తరిమికొట్టినవాడివి, బాబాయి కూతుర్ని మండుటెండలో పరార్ చేసిన వ్యక్తి జగన్.. ఎన్నడూ వారి గురించి ఆలోచించని జగన్ ఇప్పుడు తగుదునమ్మా అని వంశీ ని పరామర్శించడం రాష్ట్ర మహిళల్ని కించపరచడమే

మహిళలను మానసిక క్షోభ పెట్టిన వంశీని పరామర్శించడానికి జగన్ వెళ్లడం సిగ్గుచేటు. మహిళల పట్ల గౌరవం, ప్రేమ ఉండవు కానీ.. భూకబ్జాదారులు, దుర్మార్గులు, అరాచక, అసాంఘిక శక్తులపట్ల గౌరవం, ప్రేమ జగన్ కు జాస్తి. ఏ తప్పు చేయని వాడిని పరామర్శించడంలో తప్పులేదుగానీ... తప్పుల మీద తప్పులు చేసినవాడిని పరామర్శించడం పెద్ద తప్పు. నవ్విపోదురుగాక నాకేంటి అన్నట్లుగా తాను పరామర్శలకు వెళ్తాను, నన్నెవరు ఆపడానికంటే అది జగన్ ఇష్టం. ముద్దాయిలన్నా, జైలన్నా జగన్ కు ఎందుకంత ప్రేమ?

నెల్లూరు జైల్లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, విజయపాల్, బోరుగడ్డ అనిల్ లాంటివారిని జగన్ ఎందుకు పరామర్శించలేదు?

జగన్ రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించడం దురదృష్టకరం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఒక కరుడు కట్టిన అసాంఘిక వాది, అసాంఘిక శక్తి, భూ కబ్జాదారుడు, దళిత వర్గాల మీద దాడి చేసే వ్యక్తి, మహిళలు అంటే అతనికి ఏమాత్రం గౌరవం లేదు. అతనిపై అనేక కేసులున్నాయి. అలాంటి వ్యక్తిని జగన్ పరామర్శించడమేంటి? ఒక ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిని కిడ్నాప్ చేసి, హింసించి అంతకు ముందు పోలీసులకు ఇచ్చిన సాక్ష్యాన్ని వక్రీకరించి కోర్టులో సాక్ష్యం ఇచ్చేటట్లుగా చేసిన తప్పుడు వ్యక్తి వల్లభనేని వంశీ. దళితుడిని బలవంతం చేసిన దౌర్భాగ్యున్ని, దుర్మార్గుడిని పోలీసులు అరెస్టు చేస్తే.. విజయవాడ డిస్ట్రిక్ట్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంటే.. జగన్ పరామర్శకు వెళ్లడంలో అర్థంలేదు.

జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీచ, నికృష్ట సంఘ వ్యతిరేకి అయిన వంశీ మోహన్ గన్నవరం ఎమ్మెల్యే గా అతను సాగించిన అసాంఘిక కార్యక్రమాలు, అకృత్యాలు, దౌర్జన్యాలు, దోపిడీలు అన్నీ ఇన్నీ కావు. వీటన్నిటిని కూడా పోలీసులు కేసులు రిజిస్టర్ చేసి అరెస్టు చేశారు. అతన్ని పరామర్శించడానికి జగన్ జైలుకెళ్లడమేంటి?

నేను వస్తున్నాను నీకేం పర్వాలేదు అని అన్నట్లుగా ఉంది జగన్ వాలకం. ఏంటి దొంగలు దొంగలు సానుభూతి తెలియజేసుకుంటున్నారని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. మేమంతా ఒకటేనయ్యా మీకు అర్థం కాదు అని జగన్ మోహన్ రెడ్డి అన్నట్లుగా ఉంది. ముద్దాయిలు అంటే ఎందుకు జగన్ కు అంత ప్రేమ, వల్లమాలిన ప్రేమ చూపిస్తారు. జగన్ ముద్దాయిలను బాగా అభిమానిస్తారు. జైల్లో ఉన్న చాలా మంది ముద్దాయిలు కూడా "మా జగన్, మా జగన్" అంటారట ఎందుకో మరి? జైల్లో ఏమైనా వకాల్తా తీసుకున్నారా?

16 నెలలు చంచల్ గూడ జైల్లో ముద్దాయిగా ఉన్నప్పుడు వాళ్ళతో పెరిగిన అనుబంధం కాబోలు... వంశీ అన్యం పుణ్యం ఎరగడని, నిజాయితీపరుడని నిరూపించగలరా? దొంగ పట్టాలు పంచిన ఘనత వంశీది. పట్టిసీమ మట్టి కొట్టేయలేదని నిరూపించగలరా? వంశీ ఒక నీచుడని రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిది నెలలు అయిన తర్వాత అతన్ని ఇప్పుడు అరెస్ట్ చేశారే, ముందే చేయాల్సింది అని అందరూ అడుగుతున్నారు. ఎందుకు ఇంత ఆలస్యం అయిందని ప్రశ్నిస్తున్నారు.

దళితుడిని తీసుకెళ్లి కిడ్నాప్ చేసి కొడితే వాడిని పరామర్శించడానికి మీరు వెళ్తారా? ఏ పార్టీ దళితుల పట్ల ప్రేమ మీకు అతని మీద ప్రేమ దళితుడిని కొట్టినందుకు అతన్ని అభినందించడానికి వెళ్తున్నారా? జగన్ వ్యవహార శైలిని చూసి అన్ని వర్గాలు ఈసడించు కుంటున్నాయి. ఛీకొడుతున్నాయి. ఇలాంటి వ్యక్తిని పలకరించడానికి సిద్ధమవుతారా? ఇది ఎక్కడి న్యాయం? జగన్ మోహన్ రెడ్డి! ముఖ్యమంత్రిత్వంలో సారా రేట్లు విపరీతంగా పెంచాదని ఒక బూతు మాట అంటే ఓం ప్రతాప్ ని చంపేశారు. అతని ఫోన్ ఇప్పటికి ఇవ్వలేదు. ఓం ప్రతాప్ ఇప్పటికి కూడా వారి టెలిఫోన్ సెల్ ఫోన్ ఎక్కడ ఉందో తెలియదు.

జగన్ జాతకం ఎవరికి తెలియనిదికాదు? మీ వ్యవహార శైలి మాకు తెలియదా? దళితులను మీరు ఏ మాత్రం ప్రేమిస్తారో మాకు తెలియదా? నాయకుడిగా ఐదేళ్ల ముఖ్యమంత్రి గా పనిచేసే వ్యక్తిగా ఇలా వెళ్ళటం ఒక ముద్దాయిని పలకరించడానికి వెళ్లడం తన ప్రిస్టేజిని దిగజార్చుకోవడమేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

# 'జగన్నాథ ' రథచక్రాల కింద కమ్మ,కాపు నేతలు

మొదటి పేజీ తరువాయి..

'ఎత్తైన పీట' కూడా వేశారనుకోండి. అదే వేరే ముచ్చట. మరిక్కడ బలయిపోయింది ఎవరు? ఎవరంటే..వైసీపీ లోని కమ్మ,కాపు, బీసీ, దళిత నేతలు. అంతేగా.. అంతేగా?! కమ్మ నేత వంశీతో జగన్మోహన్‌రెడ్డి ములాఖత్ నేపథ్యంలో.. సోషల్‌మీడియా వేదికగా జరుగుతున్న హాట్ టాపిక్ ఇది. దీనిపై కుల సంఘాలు పెడుతున్న పోస్టులే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీ అనే కమ్మ వైసీపీ నేతను.. జగన్ పరామర్శించే ముందురోజుల నాటి ముచ్చట ఇది. జగన్ నేతృత్వంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు, విభజించి పాలించే సూత్రాన్ని కులాలపై ప్రయోగించి సక్సెస్ అయ్యారు. టీడీపీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్, వారి కుటుంబసభ్యులను తిట్టేందుకు జగన్ తన పార్టీలోని అదే కమ్మ నేతలను ప్రయోగించారు.

వల్లభనేని వంశీ, కొడాలి నాని, వసంత కృష్ణప్రసాద్, ఎంపి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌లతో టీడీపీ అధినేత కుటుంబాన్ని తిట్టించారు. వీరిలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాత్రం మిగిలిన వారిలా అనాగరికంగా కాకుండా, రాజకీయ విమర్శలు చేశారు. అయితే ఆయన మాజీ మంత్రి దేవినేని ఉమాపై మాత్రం నిప్పులు కురిపించారు. సీన్ కట్ చేస్తే, ఎన్నికల ముందు అదే వసంత టీడీపీలో చేరడం, దేవినేనికి ఎసరు పెట్టి ఆయనకు రావలసిన టికెట్ తీసుకుని గెలవడం జరిగిపోయింది.వల్లభనేని వంశీ, కొడాలి నాని అయితే బాబు కుటుంబాన్ని దారుణంగా తిట్టిపోశారు. టీడీపీ పగ్గాలు జూనియర్ ఎన్టీఆర్‌కు అప్పగించాలని నాని-వంశీ గళమెత్తారు. నిండుసభలో వారు బాబు భార్య భువనేశ్వరిని విమర్శించడంతో, బాబు మనస్తాపానికి గురయ్యారు. తాను మళ్లీ సీఎంగానే సభలో అడుగుపెడతానని భీషణ ప్రతిజ్ఞ చేసి సభ నుంచి నిష్క్రమించారు.

తర్వాత రోజు పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సందర్భంలో.. బాబు భావోద్వేగానికి గురయి, ఏడ్చేశారు. ఇన్నేళ్ల బాబు రాజకీయ జీవితం చూసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన తొలిసారి ఆవిధంగా కన్నీళ్లు పెట్టుకోవడం షాక్‌కు గురిచేసింది. అంటే వైసీపీలోని కమ్మ నేతలతో జగన్, ఏ స్థాయిలో చంద్రబాబును తిట్టించారో స్పష్టమవుతుంది.

కొడాలి నానితో అయితే చంద్రబాబును వయసుకూ గౌరవం ఇవ్వకుండా.. వాడు,వీడు, నీచుడు, నికృష్టుడు అనే దారుణాతిదారుణ పదాలతో తిట్టించారు. ఈ స్క్రిప్టు అంతా నాటి మీడియా సలహాదారు కృష్ణమోహన్ ఆఫీసు నుంచే వైసీపీ కమ్మనేతకు వెళ్లేది. ఒక్క కమ్మనేతలకే కాదు. కాపు, బీసీ, దళిత నేతలు సైతం ఆ స్క్రిప్టునే ఫాలో అయ్యేవారన్నది బహిరంగమే.ప్రధానంగా మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడికి సైతం కమ్మ, దళిత నేతలనే ప్రయోగించడం విశేషం. కమ్మవర్గానికి చెందిన దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, దళితనేత నందిగం సురేష్ వర్గీయులతో పార్టీ ఆఫీసుపై దాడులు చేయించారు. దానిపై ఇంకా కేసులు-విచారణ కొనసాగుతోంది.

అయితే దీనికి నాటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి వ్యూహారచన చేశారని టీడీపీ బహిరంగంగానే ఆరోపించింది. పోలీసు సైతం సజ్జల వద్దకు వెళ్లిన తర్వాతనే వ్యూహరచన అమలు చేశారని చెబుతున్నారు.

ఇక అప్పట్లో వైసీపీకి కంట్లో నలుసుగా ఉన్న.. కాపు వర్గానికి చెందిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్, నాడు బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణపై ఇదే అస్త్రం సంధించారు. అంటే వైసీపీలోని కాపు నేతలతోనే వారిద్దరినీ తిట్టించారు. అంబటి రాంబాబు, కన్నబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, అవంతి శ్రీనివాస్‌తో వారిని తిట్టించారు. బీసీ నేత జోగి రమేష్‌తో బాబు ఇంటిపై దాడికి ఉసికొల్పారు.

అమరావతిలో చంద్రబాబు నాయుడు పర్యటనలను అడ్డుకోవడం, బాబు కాన్వాయ్‌పై రాళ్లేయడం, అమరావతి గ్రామాల్లోని టీడీపీ, జనసేనకు చెందిన కమ్మ-కాపు నేతలపై దాడులు చేయించే బాధ్యతను, దళిత ఎంపి నందిగం సురేష్‌కు అప్పగించారు. ఈ విధంగా తన ప్రత్యర్థులు ఏ కులం వారయితే, తన పార్టీలోని అదే కులం వారితో తిట్టించడం ద్వారా, కులరాజకీయాలను తెరలేపారు.

అయితే ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడా రెడ్డి నేతలను భాగస్వాములను చేయకపోవడం చూస్తే, జగన్ ఎంత తెలివిగా ఈ కులసూత్రం అమలు చేశారో అర్థమవుతుంది. ఈ విషయంలో ఒక్క సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విషయంలోనే, కొద్దిగా మినహాయింపు ఇచ్చారు. సోమిరెడ్డిపై తన పార్టీకి చెందిన రెడ్డినేతలతోనే విమర్శలు చేయించారు. తన రెడ్డి సామాజికవర్గానికి చెందిన కాంట్రాక్టర్లకు జగన్మోహన్‌రెడ్డి వేలకోట్ల రూపాయల లబ్ధి చేకూర్చారు. మేఘా కంపెనీకి నవయుగను తప్పించి పోలవరం కట్టబెట్టారు. కాకినాడ పోర్టును కెవిని బెదిరించి, దానిని విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడికి ఇప్పించారు. తన జిల్లాకు చెందిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి వేలాదిరూపాయల కాంట్రాక్టులు దోచిపెట్టారు. షిర్డిసాయి కంపెనీ జగన్ బినామీ అని విపక్షంలో టీడీపీ ఆరోపణలు కూడా చేసింది.

అవసరం లేకపోయినా వేల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేయించారు. వందల ఎకరాల భూమిని అప్పనంగా కట్టబెట్టారు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా వారికి మాత్రం, బిల్లులు ఆగమేఘాలపై చెల్లించారు. ఇక కీలకమైన సలహాదారుల పదవులతోపాటు, కీలక శాఖలు, ఆదాయం వచ్చే కీలక పదవులన్నీ రెడ్లకే కట్టబెట్టడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేశారు.

అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా జగన్ జమానాలో వెలిగిన మేఘా, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీలకు పెండింగ్ బిల్లులను పువ్వుల్లో పెట్టి అప్పగించారు. అక్కడితో ఆగకుండా, పులివెందుల మునిసిపాలిటీ, కడప జిల్లాలో కాంట్రాక్టులు చేసిన రెడ్ల కంపెనీలకు పెండింగ్ బిల్లులన్నీ విజయవంతంగా పూర్తి చేయడమే ఆశ్చర్యం.

పార్టీ ప్రముఖులు, సీఎంఓ అధికారులు, ఆర్థికశాఖ ప్రముఖులు, కడప జిల్లాకు చెందిన టీడీపీ-బీజేపీ ప్రముఖుల ప్రమేయం లేకుండా, కీలకమైన బిల్లులు చెల్లించడం అసాధ్యమన్నది మెడపై తల ఉన్న ఎవరికైనా అర్థమయ్యేదే.ఇప్పుడు కూటమి అధికారం వచ్చినప్పటికీ.. షిర్డిసాయికి ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవడంలో గానీ, ఆ కంపెనీ పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించకపోవడం గానీ జరగడం లేదంటే.. జగన్ నాటిన మొక్క, ఏ స్థాయిలో మహావృక్షమయిందో తెలుస్తూనే ఉందన్న వ్యాఖ్యలు అటు కూటమి నేతల్లోనూ వినిపిస్తున్నాయి.

మళ్లీ మేఘాకే పోలవరం అప్పగించడంపైనా ఇలాంటి వ్యాఖ్యలే వినిపిస్తున్నాయి. టీడీపీ విపక్షంలో ఉండగా షిర్డిసాయి, మేఘాలపై చేసిన అవినీతి ఆరోపణలు, విజిలెన్స్ విచారణ హెచ్చరికలు ఏమయ్యాయన్నది పార్టీ శ్రేణుల ప్రశ్న.

సీన్ కట్ చేస్తే.. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి జైల్లో ఉన్న తన పార్టీ కమ్మ నేత వల్లభనేని వంశీ వద్దకు పరామర్శకు వెళుతున్నారు. అంతకుముందు జైల్లో ఉన్న దళిత నేత నందిగం సురేష్‌నూ గుంటూరు జైలుకు వెళ్లి కలిసివచ్చారు. వీరిద్దరూ చంద్రబాబును, ఆయన పార్టీపై దాడులు చేసిన వారే.

పార్టీ ఆఫీసుపై దాడి కేసులో వైసీపీ కమ్మ నేత దేవినేని అవినాష్ కూడా ముద్దాయిగా ఉన్నారు. మరో కమ్మ నేత కొడాలి నానిపైనా కేసుల ఉచ్చు బిగిసుకుంటోంది. విశాఖ మాజీ ఎంపి సత్యనారాయణ ఇప్పటికే కేసులు ఎదుర్కొంటున్నారు. సో.. జగన్ కోసం బట్టలు చించుకున్న వైసీపీ కమ్మనేతలు కష్టాల్లో ఉన్నట్లు కనిపిస్తూనే ఉంది.

ఇక కాపు నేత పేర్ని నాని, ఆయన భార్య, కుమారుడు ఇప్పటికే గోడబీన్ స్టాకుకు సంబంధించి పీకల్లోతు కేసుల్లో ఉన్నారు. వారికి బెయిల్ రావడంతో కొంత ఊరట. మరో కాపు నేత అంబటి రాంబాబు పోలీసు ఆంక్షల మధ్య గడుపుతున్నారు. బీసీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ ఇప్పటికే చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో ఇరుక్కోగా, ఆయన కుమారుడిపై భూముల కుంభకోణం కేసు ఉచ్చు బిగిసిన విషయం తెలిసిందే.దీన్నిబట్టి జగన్ రెడ్డి టీడీపీపై ఉసిగొల్పిన వైసీపీ కమ్మ-కాపు-బీసీ-దళిత నేతలందరూ .. కేసులతో పోలీసుస్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరుగుతున్నట్లు స్పష్టమవుతోంది.

అదే సమయంలో జగన్మోహన్‌రెడ్డి వల్ల కాంట్రాక్టులు, పదవులు పొందిన రెడ్లు మాత్రం.. చీకూచింతా లేకుండా వ్యాపారాల్లో బిజీగా ఉన్నారు. సో.. వైసీపీని ఇంకా అభిమానించే అమాయక కమ్మ-కాపు-బీసీ-దళితులు ఇప్పటికయినా కళ్లు తెరవకపోతే, వారికీ వంశీ గతి ఖాయమని సోషల్‌మీడియాలో కథనాలు, కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా అసలు జగన్ వల్లే వంశీ రాజకీయ జీవితం నాశనం అయిందని కమ్మ సంఘాలే విరుచుకు పడుతుండటం విశేషం.


# సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది కీలకపాత్ర

మొదటి పేజీ తరువాయి..

కల్పించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మెరుగుపరిచే విషయంలో ఐటీసీఎక్స్ సేవలు అందిస్తోందని అన్నారు. 17 దేశాల నుంచి 1,581 దేవాలయాలను ఏకంచేస్తూ ఇటువంటి మంచి కార్యక్రమానికి ఐటీసీఎక్స్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. దేవాలయాల్లో మొదటిసారి ఎన్టీఆర్ అన్నదానాన్ని 1983-84లో ప్రారంభించారు. రూ. 2 వేల కోట్లతో ప్రస్తుతం కార్పస్ ఉంది. రూ. 440 కోట్ల కార్పస్‌తో 2003లో ప్రాణదానం పథకాన్ని ప్రారంభించాం.

## ఆలయాల ఆర్థిక వ్యవస్థ రూ.6 లక్షల కోట్లు

సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించేందుకు దేవాలయ వారసత్వాన్ని, ఆధ్యాత్మికతను, సాంకేతిక బలాన్ని వినియోగించుకోవాలని దేశాన్ని కోరుతున్నా. ఆధ్యాత్మిక సంపద రక్షణలో ఏఐ ఇంటిగ్రేషన్,










ఫిన్‌టెక్ సొల్యూషన్స్, విరాళాల వినియోగం, సుస్థిరత, భద్రత, రద్దీ నియంత్రణ, ఆర్థిక పారదర్శకతను ఐటీసీఎక్స్ చెబుతోందని, ఆలయాల నిధుల నిర్వహణ, చట్టపరమైన సవాళ్లకు ఐసీటీఎక్స్ పరిష్కార మార్గాలను చూపిస్తుందని అభిప్రాయపడ్డారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ -2047కు అనుగుణంగా ఐసీటీఎక్స్ దేవాలయాల నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి సహకరిస్తూ ప్రపంచంలో దేవాలయాలకు సహకారాన్ని అందిస్తోందని తెలిపారు. భారతదేశంలోని అన్ని ఆలయాల ఆర్థిక వ్యవస్థ విలువ రూ.5 లక్షల కోట్ల నుంచి రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుందని అన్నారు. ఇంతటి విలువైన ఈ సంపదను కాపాడుకోవాలంటే ఆలయాల నిర్వహణలో పారదర్శకత అవసరమని అభిప్రాయపడ్డారు.

## ఆలయ బోర్డుల్లో బ్రాహ్మణులకు, నాయీ బ్రాహ్మణులకు అవకాశం

ఆలయ సాంప్రదాయాల్లో బ్రాహ్మణులకు, నాయీ బ్రాహ్మణులకు ఉన్న అనుబంధాన్ని గుర్తించి ఆలయాల ట్రస్ట్ బోర్డుల్లో వారికి అవకాశాలు కల్పించాం. భక్తులు ఆలయాలను సంతోషంగా సందర్శించేందుకు సౌకర్యాలు కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. ఆలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడటం ప్రభుత్వ విధానంగా పెట్టుకున్నాం. అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ వేతనాన్ని రూ.15 వేలకు పెంచాం. వేద విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు చెల్లిస్తున్నాం. మా ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే దేవాలయాల అభివృద్ధికి రూ.134 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం. పరిమిత ఆదాయం ఉన్న చిన్న దేవాలయాల మనుగడకు దూప దీప నైవేద్యానికి అందించే సాయాన్ని రూ.10 వేలకు పెంచామని అన్నారు.

## దేవతల రాజధాని నిర్మిస్తున్నాం

దేవేంద్రుడి రాజధాని స్ఫూర్తితో దేవతల నివాసంగా అమరావతి రాజధాని నిర్మిస్తున్నాం. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉంచేలా చర్యలు తీసుకుంటాం. దేవునికి సేవ చేయడమంటే మానవాళికి సేవ చేయడమే. ఆలయ నిర్వహణలో అవినీతికి తావులేకుండా చేస్తాం. వెంకటేశ్వరస్వామి దగ్గర మోసం చేస్తే ఆయన క్షమించరు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి.

## ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తీసుకుంటున్నాం

రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. 2024లో ఏపీ 21 కోట్ల మంది ఆలయాలను సందర్శించారు. తిరుమల, శ్రీశైలం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలకు నిలయంగా ఏపీ ఉంది. జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, పంచారామాలు కొలువై ఉన్నాయి. రాష్ట్ర సంస్కృతిని చాటేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తోంది. వేద, ఆగమ సంప్రదాయాల విషయాలలో స్వేచ్ఛను కల్పించాం. దేవాదాయ శాఖలో సంస్కరణలు ప్రవేశపెట్టాం. యాత్రికులు, భక్తుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు ఎక్కడా లేని విధంగా ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తీసుకుంటున్నాం. దేవాలయాల సందర్శనకు వచ్చే వారికి పూర్తి స్థాయిలో సంతృప్తిని కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.








జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 18, ఫిబ్రవరి 2025







## ఆసుపత్రుల్లో సరిపడా ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్లు

- అవసరాల మేరకు అదనంగా ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్లను కొనుగోలు
- దయచేసి ఆధారాలు లేని వార్తలని ప్రచురించొద్దు
- జిబియస్‌పై వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి:** రాష్ట్రంలో నమోదవుతున్న గులియన్ బారీ సింద్రోం (జిబియస్)పై వైద్య,ఆరోగ్య శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అప్రమత్తంగా ఉంది. వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు , నేను పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంపై సమీక్ష చేశారు.

గతంలో నమోదైన జిబియస్ కేసుల వివరాల్ని పూర్తి స్థాయిలో విశ్లేషించి, ఈ వ్యాధి సోకడానికి మరియు విస్తరించడానికి కారణాల్ని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలోనూ మరియు ప్రస్తుతం రాష్ట్రంలో నమోదైన కేసుల వివరాల్ని ముఖ్యమంత్రి కి తెలియజేశాను. 2024లో 17 ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో మొత్తం 301 కేసులు 10 ఆసుపత్రుల్లో నమోదయ్యాయి. వాటిలో అత్యధికంగా గుంటూరు జిజిహెచ్‌లో 115, కాకినాడ జిజిహెచ్‌లో 45, విజయవాడలో 45, కర్నూలులో 33, విశాఖపట్నం కెజిహెచ్ లో 28, నెల్లూరులో 21 నమోదయ్యాయి. 4 జిజిహెచ్ లలో 1 నుంచి 8 దాకా నమోదయ్యాయి. పాడేరు,రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, ఒంగోలు,నంద్యాల, అనంతపురం జిజిహెచ్ ల పరిధుల్లో కేసులు నమోదు కాలేదు.

గుంటూరు జిజిహెచ్ లో అత్యధికంగా కేసులు నమోదుకు కారణాలు విచారించాను. అక్కడ న్యూరాలజీ విభాగం సామర్థ్యత దృష్ట్యా మరియు ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్ లభ్యత కారణంగా, చుట్టుపక్కల జిల్లాల నుంచి, ఇతర ప్రభుత్వాసుపత్రుల నుంచి కేసులు రావడం కారణమని అధికారులు చెప్పారు.

ఈ ఏడాది జనవరిలో 43 జిబియస్ కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 17 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గతేడాది, ఈ ఏడాది నమోదైన జిబియస్ రోగుల పూర్వాపరాల్ని క్షుణ్ణంగా పరిశీలించి ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితుల్ని గుర్తించాలని వైద్య శాఖ ఉన్నతాధికారుల్ని ఆదేశించాను.

రాష్ట్రంలో జిబియస్ బారిన పడిన వారికి చికిత్స అందించేందుకు సరిపడా ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్లు ఉన్నాయి. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం జిజిహెచ్ లలో మొత్తం 749 ఇంజక్షన్లు ఉన్నాయి. దీనికి అదనంగా ఎపిఎంఎస్ ఐడిసి గోడౌన్లలో మరో 469 ఇంజక్షన్లు ఉన్నాయి. వీటిలో 420 ఇంజక్షన్లను 13 జిజిహెచ్ లకు తరలిస్తున్నాము. దీంతో మొత్తం 17 జిజిహెచ్ ల్లో ఈ ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయి.

నిరంతరం పరిస్థితిని అంచనా వేస్తూ...అవసరాల మేరకు అదనంగా ఇమ్యునోగ్లోబిలిన్ ఇంజక్షన్లను కొనుగోలు చేస్తాము.

## ప్రజాస్వామ్యాన్ని మీరే కాపాడాలి మేడమ్

- స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో కూటమి పార్టీలు చేస్తున్న అరాచకాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి ఫిర్యాదు చేసిన వైయస్సార్సీపీ ప్రతినిధుల బృందం.
- రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసిన వైయస్సార్సీపీ నేతలు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్టు, వైయస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, కొమ్మూరి కనకారావు, అంకంరెడ్డి నారాయణమూర్తి

**విజయవాడ:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయపెట్టడానికి వారి ఇళ్లను కూల్చివేయడంతో పాటు దాడులకు దిగడం, పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని లాఠీల మాటున లూటీ చేస్తున్నారని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో లెక్కకు మించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు.

పిడుగురాళ్లలో టీడీపీ గెలుపు ఎలాంటిదో అందరికీ తెలుసన్నారు. తునిలో కూటమి పార్టీలకు సరైన సంఖ్యాబలం లేకపోవడం వల్ల ఇప్పటికి రెండు దఫాలుగా వాయిదా పడిందని.. పాలకొండలో ఒకే ఒక ఎస్సీ సభ్యురాలు ఉంటే ఆమెను కూడా వారి పార్టీ తరపున నిలబెట్టే ప్రయత్నం చేయడం దారుణని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో ఇవాళ పాలకొండ, తుని, పిడుగురాళ్ల మూడు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులమీద అధికార పార్టీ దౌర్జన్యాలు, కిడ్నాపులు చేస్తూ దమనకాండకు పాల్పడుతుందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు సజావుగా జరిపించాలని పదే, పదే రాష్ట్ర ఎన్నికల కమిషన్ తలుపు తడుతున్నా కూడా... స్థానికంగా ఉన్న ఎస్పీ, కలెక్టర్, ఎన్నికల అధికార్లను సరైన దిశగా నడిపించడం లేదని మండిపడ్డారు.

కూటమి నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతుంటే అధికార్లు నిశ్చేష్టులై చూస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో సంఖ్యాబలం ప్రకారం గెలుపోటములుంటాయని.. అలాంటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గెల్చిన వారిని కిడ్నాప్ చేసి వాళ్లతో పోటీ చేయించడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని నిలదీశారు. రాష్ట్రంలో గూండా రాజ్యం నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలుపోటములు రాజకీయాల్లో సహజమని...కానీ ఈ తరహా దాడులు, అధికారుల ఏకపక్ష నిర్ణయాలు అన్నీ రికార్డెడ్‌గా ఉంటాయన్న విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులను అన్యాయంగా, దౌర్జన్యంగా భయపెట్టి ఓట్లేయించుకుంటున్న టీడీపీ నేతల అకృత్యాలపై గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎన్నికల



అధికార్లు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని వైయస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఉపఎన్నిక ప్రక్రియ మొదలైన తర్వాత కూటమి పార్టీలు చేస్తున్న దౌర్జన్యాలపై ఎన్నికల కమిషన్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం నాలుగోసారి కలిసి ఫిర్యాదు చేశామని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. అధికార పార్టీ ఆగడాలను, రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామిక విధానాలను, వ్యవస్థలను కాపాడాల్సిన అధికారులు చేష్టలుడిన చూస్తున్న వైనాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకొచ్చామన్నారు.



## అర్హులందరికీ రేషన్ కార్డులు

**హైదరాబాద్:** రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సిక్కిం రాష్ట్రం హిమాలయాల్లో మొక్కలు నాటిన బోయినపల్లి వినోద్ కుమార్, డాక్టర్ మాధవి దంపతులు




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల

## ఆవిర్భావ దినోత్సవానికి జనసేన భారీ సన్నాహాలు

**పిఠాపురం:** జనసేన పార్టీ ఆవిర్భావ సభను మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పదేళ్ల పాటు ఎన్నో ఇబ్బందులు పడిన తర్వాత జనసేన పార్టీ చిరస్మరణీయమైన విజయాలను అందుకుంది. అందుకే ఈ సారి ఆవిర్భావ వేడుకల్ని అత్యంత భారీగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు పిఠాపురం అయితేనే సరైన వేదిక అనుకున్న పార్టీ పెద్దలు వేదికను ఎప్పుడో ఖరారు చేశారు. ఇప్పుడు సమయం దగ్గర పడుతూండటంతో సన్నాహాలు ప్రారంభించారు.

పార్టీ ప్లీనరీతో పాటు ఆవిర్భావ సభను నిర్వహించే అవకాశం ఉంది. వందకు వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన పార్టీగా జనసేన పార్టీ రికార్డులకు ఎక్కింది. ఈ విజయాన్ని నెత్తికెక్కించుకోకుండా..భవిష్యత్ లో పార్టీని మరింతగా బలోపేతం చేసుకునేలా చేయడం, రాష్ట్ర పునర్ నిర్మాణంలో జనసేన పార్టీ పోషించే పాత్రతో పాటు..సోషల్ మీడియా విషయంలో జనసైనికులు నిర్వర్తించాల్సిన బాధ్యతల విషయంపైనా ఈ వేదికగా దిశానిర్దేసం చేసే అవకాశం ఉంది.

పవన్ కల్యాణ్ తన పార్టీ భవిష్యత్ విషయంలో క్యాడర్ ను దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సారి కీలక ప్రకటనలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గురి పెట్టిన లక్ష్యాన్ని అందుకునేలా సరైన దిశానిర్దేశం



చేయనున్నారు. ఇప్పటికే జనసేన ఆవిర్భావ సభ కోసం కమిటీలను నియమించారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు.



కేసీఆర్ జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి,వేడుకలు జరిపిన మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దంపతులు








## 5 సంస్థలు...2 వేల కోట్ల పెట్టుబడులు

- రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత
- త్వరలోనే ఆయా సంస్థలతో ఒప్పందాలు
- ఆ పరిశ్రమల స్థాపనతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు
- మరిన్ని సంస్థలతో ఫలప్రదంగా ముగిసిన చర్చలు
- చంద్రబాబు బ్రాండ్‌తో ఏపీకి పెట్టుబడుదారుల క్యూ
- త్వరలో ఆంధ్రలోనూ పెట్టుబడిదారుల సదస్సు : మంత్రి సవిత

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు అయిదు సంస్థలు ముందుకొచ్చాయని, చేనేత రంగంలో రూ.2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. త్వరలో ఆ సంస్థలతో ఎంవోయూలు చేసుకోబోతున్నామని, ఆయా కంపెనీల ఏర్పాటుతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు.

న్యూఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ భారత్ టెక్స్-2025 ఎగ్జిబిషన్ లో మంత్రి సవిత రెండో రోజు సోమవారం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ లో పాల్గొన్న పలువురు దేశ, విదేశ పెట్టుబడుదారులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి, చేనేత రంగంలో అవకాశాలు గురించి వివరించారు.

పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ అనువైన ప్రాంతమని వెల్లడించారు. చేనేత పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహణకు ప్రభుత్వ తోడ్పాటు అందించడంతో పాటు నాణ్యమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పలు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. ఆయా కంపెనీల ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలప్రదం కావడంతో, అడ్వాన్స్ టెక్స్ టైల్స్ అసోసియేషన్, ఐటీఎంఎఫ్, మాస్కో ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ సహా మరో రెండు సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుడులు పెట్టడానికి సుముఖం వ్యక్తం చేశారు.

రూ.2 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టడానికి ఈ సంస్థలు ప్రతినిధులు ముందుకొచ్చారు. త్వరలోనే ఈ పెట్టుబడులుపై ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకోడానికి రాష్ట్రానికి రానున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు మంత్రి సవితకు తెలిపారు. వీరే కాకుండా దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి సవిత నేతృత్వంలో ఏపీ బృందం చర్చలు జరిపింది. ఏపీలో రూ.400 కోట్ల మేర అప్ సైక్లింగ్ కు అవకాశాలున్నాయన్నారు. ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని పెట్టుబడుదారులకు మంత్రి సవిత సూచించారు.

త్వరలో మరిన్ని ఎంవోయూ కుదుర్చుకోనున్నామని మంత్రి వెల్లడించారు. కర్నాటకకు చెందిన ప్రతినిధులు ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపినట్లు మంత్రి సవిత వెల్లడించారు. రష్యాలో టెక్స్ టైల్స్ వేర్ హౌస్ ఏర్పాటుకు ఏపీకి చెందిన గుంటూరు టెక్స్ టైల్స్ పార్క్ అంగీకారం తెలిపిందని మంత్రి సవిత వెల్లడించారు.

### చంద్రబాబు బ్రాండ్‌తో పెట్టుబడుల వెల్లువ

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. న్యూఢిల్లీలో ఈ నెల 14వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ విజయవంతమైందన్నారు. 126 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారన్నారు. భారత్ టెక్స్ వల్ల చేనేత రంగంలో పెట్టుబడులకు, చేనేత వస్త్రాల మార్కెటింగ్ కొత్త అవకాశాలు లభించాయన్నారు. ఖాదీ ఈజ్ ఏ నేషన్...ఖాదీ ఈజ్ బీ కమింగ్ ఫ్యాషన్ అంటూ ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. దేశంలో వ్యవసాయం తరవాత అత్యధికంగా ఆధారపడిన రంగం చేనేత రంగమేనన్నారు.

ఏపీలో చేనేత రంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు అత్యధిక శాతం చేనేత ఉత్పత్తుల్లో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే సీఎం చంద్ర బాబునాయుడు చేనేత పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. 2014-19 మధ్య చేనేత పరిశ్రమకు, నేతన్నలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. దీంతో అయిదేళ్లు చేనేతకు స్వర్ణయుగంగా మారిందన్నారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం చేనేతపై చిన్నచూపు చూడడంతో, నేతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

2024 ఎన్నికల్లో మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో, చేనేత పరిశ్రమకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. చంద్రబాబే ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన పాలనాదక్షతపై నమ్మకంతో ఎందరో పెట్టుబడుదారులు ఏపీలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారన్నారు. చేనేతతో సహా మరెన్నో రంగాల్లో పెట్టు బడులు పెట్టడానికి ఏపీకి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారన్నారు.

### త్వరలో ఏపీలో పెట్టుబడుదారులతో సమావేశం

భారత్ టెక్స్ అందించిన స్ఫూర్తితో త్వరలో ఆంధ్రప్రదేశ్ లోనూ చేనేత పరిశ్రమలో పెట్టుబడులు పెట్టేలా సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా పెట్టుబడులు పెట్టేవారికి అనువైన వాతారణం కల్పించారన్నారు. సుస్థిరమైన పాలనతో పాటు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ఏపీలో పలు దిగ్గజ కంపెనీలు పెట్టాయన్నారు. చేనేత రంగంలోనూ పెట్టుబడులు పెట్టేలా సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

### 35 హ్యాండ్ క్రాఫ్ట్స్ కు కేంద్రం గుర్తింపు

వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడక్ట్ కింద రాష్ట్రంలో 35 హ్యాండ్స్ క్రాఫ్ట్స్ కు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లభించిందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల జీవన విధానాలకనుగుణంగా హస్తకళలు అభివృద్ధి చెందాయన్నారు. ఏటికొప్పాక, ఆదివాసీ సవర చిత్రాలు వంటి హస్త కళలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఇలా 35 హస్త కళలకు వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ హస్త కళలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాయన్నారు. దీనిద్వారా హస్త కళాకారులు గౌరవ ప్రదమైన జీవనం సాగించేలా ఆర్థిక భరోసా లభించే అవకాశముందన్నారు.

### రాష్ట్రానికి చేయూనితనివ్వండి

అంతకుముందు కేంద్ర చేనేత, జౌళి శాఖ కార్యదర్శి బీనాను మంత్రి సవిత కలిసి పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రమందించారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు, నేతన్నలకు అండగా నిలవాలని కోరారు. సర్వశిక్ష అభియాన్ లో చేనేత దుస్తులు వాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యదర్శి బీనా దృష్టి తీసుకెళ్లారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ మిన హాయింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### పలు స్టాళ్ల సందర్శన

భారత్ టెక్స్ సందర్భంగా వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన స్టాళ్లను మంత్రి సవిత సందర్శించారు. ఆయా రాష్ట్రాలు, దేశాల సంప్రదాయలకు అనుగుణంగా తయారైన దుస్తులను పరిశీలించారు. వాటి నాణ్యత, తయారీ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఏపీ భవన్ లో నిర్వహిస్తున్న చేనేత ఎగ్జిబిషన్ ను మంత్రి సందర్శించారు. అమ్మకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 18, ఫిబ్రవరి 2025||

# భట్టి సమక్షంలో సిఇజిఐఎస్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం



**హైదరాబాద్:** 2019-2024 మధ్య జరిగిన సహకారాన్ని కొనసాగిస్తూ, తెలంగాణలో డేటా ఆధారిత పాలనను బలోపేతం చేయడం మరియు ప్రజా పాలన వ్యయాల పనితీరును మెరుగుపరచడంలో భాగంగా ఈరోజు రాష్ట్ర సచివాయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు, సిఇజిఐఎస్ ఫౌండేషన్ తో రాబోయే ఐదు సంవత్సరాలకు గాను అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించారు.

ఈ సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్, ప్రాజెక్టు డైరెక్టర్ హరినారాయన్, ప్లానింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

సిఇజిఐఎస్ ప్రాథమికంగా రాష్ట్ర ఆదాయం పెంచడంలో విశ్లేషణాత్మక మద్దతు అందిస్తుంది. అంతేకాకుండా, సిఇజిఐఎస్ విద్యుత్ వినియోగ సమర్థతను విశ్లేషించడంలో కూడా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వనుంది, దీనిలో భాగంగా సరఫరా వ్యయాన్ని తగ్గించడం, పవర్ పర్చేస్ అగ్రిమెంట్ల సమర్థతను పెంచడం, చివరి వినియోగదారుల కోసం సమర్థవంతమైన విద్యుత్ వినియోగం అందించడానికి తోడ్పడనుంది. 2019 నుండి, సిఇజిఐఎస్ ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ మరియు ఆర్థిక విభాగాలతో పాటు విద్య, మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమం, వ్యవసాయం తదితర విభాగాలతో కలిసి, పాలన పరిష్కారాలను రూపొందించి, సమర్థవంత మైన పాలనను బలోపేతం చేయడంలో సహకరించింది.

సిఇజిఐఎస్ ఫౌండేషన్ ప్రస్తుతం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, అస్సాం ప్రభుత్వాలతో మరియు కొన్ని భారత ప్రభుత్వ సంస్థలతో సహకరించి పెద్దఎత్తున పాలన సంస్కరణలను తీసుకురావడంలో సహాయపడుతోంది. ఈ క్రమంలో రాబోయే ఐదు సంవత్సరాలు సంయుక్తంగా పనిచేయాలని ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారులు CEGIS బృందం సభ్యుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

# బీజేపీ పాలనలో ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కరువు

- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ




**కర్నూలు:** బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కరువు అయిందని, రాష్ట్ర బడ్జెట్లో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాడానికి మొత్తం బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సోమవారం సీఆర్ భవన్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాటలో సుమారు 18 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయాలపాలైనారన్నారు. కుంభమేళలో ఇప్పటి వరకు 30మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించినట్లు తెలిపారు.

ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, 144 సం ఒకసారి వస్తుందని కుంభమేళపై కేంద్రము, ఇటు ఆ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం సహాయకచర్యలు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోకపోవడం గతంలో ఎన్నడూ లేదన్నారు. అమెరికా అక్రమ చొరబాటు దారులంటూ మనదేశానికి చెందిన చాలా మందిని సైనిక విమానాల్లో కాళ్ళకు, చేతికి బేడీలు వేసి విమానాల్లో కుక్కి తరలించడం దారుణమన్నారు. పారిపోవడానికి వీలులేని విమానాల్లో బేడీలు వేయవలసిన అవసరమేమిటని ప్రశ్నించారు.

మోడీ- ట్రంప్ తో మాట్లాడారని ప్రచారం చేస్తున్న పాలకులు ఇటువంటి సంఘటనలపై మోడీ ఎందుకు ట్రంప్ను ప్రశ్నించలేదన్నారు. బీజేపీ పాలనలో ప్రజల మానాలకు, ప్రాణాలకు విలువ లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నరేంద్రమోడీ ఎవరికి కోసం పనిచేస్తున్నారన్నారు. ఆదాని, అంబాని కోసం పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ఆదానిని కేసు నుండి బయట పడవేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, నరేంద్రమోడీ సిగ్గుపడాలని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రభుత్వం నిసిగ్గుగా, నిర్లజ్జగా పనిచేయలేదన్నారు.

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు హెడ్ అఫీసును కడప నుండి అమరావతికి మార్చాలని నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. విశాఖలో ఉన్న క్రిష్ణా బోర్డులను వెంటనే కర్నూలుకు మార్చాలని కోరారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామంటే కోర్టులో పిల్ వేయడం దారుణమన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేయాలని, బడ్జెట్లో 10శాతం ప్రాజెక్టులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఎన్ లెనిన్బాబు, జిల్లా సహాయకార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మోదీ, రాహుల్‌ది ఏ కులమతమైతే మాకేంది?

- బీసీలకు న్యాయం జరగడమే మాకు ముఖ్యం
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి నాటకాలు
- బీసీ అంశం నుంచి దృష్టి మరల్చడానికి కుట్రలు
- ఆ రెండు పార్టీల కుట్రలు తెలంగాణలో నడవవు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం



**హైదరాబాద్/ ఎర్రవల్లి:** బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయని, ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి రాజకీయ నాటకానికి తెరతీశాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీవి ఏ కులం, ఏ మతం అంటూ రెండు పార్టీల నాయకులు పరస్పర రాజకీయ విమర్శలు చేసుకోవడం తప్ప బీసీల గురించి కనీసం ఆలోచించడం లేదని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని నందినగర్ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామస్థులు చేపట్టిన యాగంలో పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు ఎమ్మెల్సీ కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. బీసీ అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవపట్టించడానికి మోదీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని గుర్తు చేశారు. వీళ్లు వాళ్లను, వాళు వీళ్లను తిడుతూ వాళ్లిద్దరు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితేంది కాకపోతేంది ?

రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేంది ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే తమ డిమాండ్ అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి... బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలని, ఇవి చేయకుండా మోదీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలకు ఎందుకు ? అని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని, తెలంగాణ చాలా రాజకీయ కుట్రలు చూసింది... ఆ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవవని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వంకర టింకర మాటలు మాట్లాడి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇప్పటి వరకు ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూపలేదని,14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపించిందని విమర్శించారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ ను తలవని గుండెలేదని, ప్రతీ ఒక్కరు కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆరాధిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో మరింత శక్తియుక్తులతో కేసీఆర్ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తారని చెప్పారు.

# టీడీపీకి కక్కిన కూటికి ఆశపడే దౌర్భాగ్యం పట్టింది

- టీడీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలి.. ఇదే రిపీట్ అవుతుంది
- చంద్రబాబు విధానాలతోనే ఆయనకు గుణపాఠం నేర్పుతాం
- వైయస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



**తాడేపల్లి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో వైఎస్ చైర్మన్ స్థానం కోసం అధికార తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసి వైయస్సార్సీపీ సభ్యులపై దాడులు, దౌర్జన్యాలతో తమ వైపునకు తిప్పుకుంటోదని వైయ స్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆక్షేపించారు.

భవిష్యత్తులో ఇదే రిపీట్ అవుతుందన్న విషయాన్ని టీడీపీ నేతలు గుర్తుంచుకోవాలని, చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలతోనే రాబోయే రోజుల్లో గట్టిగా బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. సంఖ్యా బలం లేకపోయినా కక్కిన కూటి కోసం ఆశపడి వైయస్సార్సీపీ సభ్యులతో గెలిచినంత మాత్రాన చంద్రబాబు సాధించేది ఏమీ ఉండదని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సుధాకర్‌బాబు స్పష్టం చేశారు.

బలం లేకపోయినా దాడులు, దౌర్జన్యాలతో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవులు పొందడానికి చేయని అరాచకం లేదు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను టార్గెట్ చేసి దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు. కక్కిన కూటికి ఆశపడే దౌర్భాగ్యం పట్టింది టీడీపీకి. పక్క పార్టీ సభ్యులను లాక్కుని గెలవాల్సిన దుస్థితికి అధికార పార్టీ దిగజారిపోయింది. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి నియంత పాలన చేస్తున్నారు. బ్రిటిష్ పాలనలో కూడా ఇంత దారుణాలు జరిగి ఉండవు.వైయస్సార్సీపీ సభ్యులను తనవైపు తిప్పుకుని సంఖ్యా బలం చూపించి ఉండొచ్చు గాక.. ఇది చంద్రబాబుకి తాత్కాలికమైన సంతోషాన్ని కలిగిస్తుండవచ్చు కానీ, ప్రజాస్వామ్య విజయం మాత్రం కాదు. ఇది చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తుంది.

పాలకొండలో కోరం లేక ఎన్నిక వాయిదా పడింది. మొత్తం 20 మంది సభ్యులుండగా ఒకరు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో రాజీనామా చేశారు. మిగతా 19 స్థానాల్లో 13 స్థానాల్లో వైయస్సార్సీపీ గెలుపొందగా 6 చోట్ల టీడీపీ గెలిచింది.అక్కడ ఎన్నికలు వాయిదా చేయడానికి రెండుసార్లు దౌర్జన్యాలు చేసింది. వైయస్సార్సీపీ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో పాల్గొనకుండా చేయడానికి విశ్వప్రయత్నాలు చేశారు. కానీ వైయస్సార్సీపీ వ్యూహాత్మకంగా కోరం లేకుండా చేసి ఎన్నికలను బహిష్కరించడం జరిగింది.

తుని మున్సిపాలిటీలో మొత్తం 30 స్థానాలు ఉండగా అన్నింటా వైయస్సార్సీపీ విజయం సాధించింది. టీడీపీకి ఒక్క స్థానం కూడా లేకపోయినా ఎలాగైనా మున్సిపాలిటీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఇప్పటికే రెండుసార్లు విఫలయత్నం చేసింది.

ఒక్క స్థానం లేకపోయినా వైస్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకోవడానికి టీడీపీ చేయని అక్రమాలు లేవు. ఫిబ్రవరి 3న ఎన్నికలు జరగాల్సి ఉన్నా, కౌన్సిలర్ల ఇళ్లపై దాడులు చేయడం, అక్రమంగా జైలు పాలు చేయడం, కౌన్సిలర్లను, వారి భర్తలను కిడ్నాప్ చేసి ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకున్నారు. మరుసటి రోజు ఫిబ్రవరి 4న కూడా అదే విధంగా దౌర్జన్యాలను కొనసాగించారు.

ఈ వారం రోజుల్లో 9 మంది కౌన్సిలర్లపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి తమ వైపునకు తిప్పుకున్నారు. వైయస్సార్సీపీ నుంచి గెలిచిన వ్యక్తినే టీడీపీ వైస్ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించుకున్నారు.

పిడుగురాళ్లలో మొత్తం 33 మంది కౌన్సిల్ స్థానాలుండగా అన్నింటా వైయస్సార్సీపీ అభ్యర్థులే విజయం సాధించారు. ఇక్కడ కూడా టీడీపీకి ప్రాతినిథ్యమే లేకపోయినా వైస్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు చేయని దౌర్జన్యాలు లేవు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పోలీసులను అడ్డం పెట్టుకుని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను కిడ్నాప్ చేయించారు. బెదిరించి, భయపెట్టి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను టీడీపీ వైపునకు తిప్పుకున్నారు.

తమకు అనుకూలంగా వ్యవహరించడం లేదన్న కక్షతో 29వ వార్డు కౌన్సిలర్ మునీరా రెండు ఇళ్లను యరపతినేని కూల్చేయించారు.

తిరుపతి కార్పొరేషన్‌లో ఒకే ఒక్క సీటుతో డిప్యూటీ మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి అనుసరించిన అప్రజాస్వామిక విధానాలను తుని, పిడుగురాళ్లలోనూ కొనసాగిస్తోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష వైయస్సార్సీపీ నాయకుల మీద దాడులు చేస్తోంది. అందుకే ఇప్పుడు చంద్రబాబు అనుసరించిన విధానాలతోనే రాబోయే రోజుల్లో ఆయనకు గుణపాఠాలు నేర్పుతామని టీజేఆర్ సుధాకర్‌బాబు స్పష్టం చేశారు.





# ఇబ్బందులు లేని దర్శనమే లక్ష్యంగా కోటప్పకొండలో ఏర్పాట్లు

- భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక
- రాష్ట్ర పండుగ హోదాలో మహా శివరాత్రి వేడుకలు
- గత ఐదేళ్లుగా పవిత్ర శైవక్షేత్ర నిర్వహణను పట్టించుకోని వైసీపీ
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో కోటప్పకొండకు పూర్వ వైభవం
- పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, పల్నాడు:** మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు వచ్చిన భక్తులందరూ.. ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరమేశ్వరుడిని మంచి దర్శనం చేసుకునే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఈనెల 26వ తేది మహా శివరాత్రిని పురస్కరించుకుని కోటప్పకొండలో జరిగే ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, అరవింద్‌లతో కలిసి మంత్రి గొట్టిపాటి పరిశీలించారు.

ఈ సందర్భంగా భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లతో పాటు వారికి తాగునీటి సదుపాయం, రవాణ, శానిటేషన్, భక్తులకు తాత్కాలిక వసతి వంటి అంశాలను అధికారులతో చర్చించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కోటప్పకొండ మహా శివరాత్రి తిరునాళ్లను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

లక్షలాది భక్తులు తరలివచ్చే ప్రాంతం కావడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు కోటప్పకొండ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శోభ పరిఢవిల్లేలా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందుల లేకుండా చూడాలన్నారు. అదే విధంగా సమాచార మార్పిడి లోపం లేకుండా, మైక్ ప్రచార



కేంద్రం నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.

## కోటప్పకొండకు పూర్వ వైభవం

టీడీపీ ప్రభుత్వ హయాంలో కోటప్పకొండ ఎంతో అభివృద్ధి జరిగిందని, మాజీ స్పీకర్ దివంగత కోడెల శివప్రసాద్ కోటప్పకొండ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రమైన కోటప్పకొండ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధికి దూరమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో.. గత ప్రభుత్వ పాలకులు భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా... కోటప్పకొండ నిర్వహణను గాలికి వదిలేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత మహా శివరాత్రిని పురస్కరించుకుని భక్తులకు మంచి దర్శనం అందే విధంగా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. క్యూ లైన్లు రద్దీ క్రమబద్ధీకరిస్తూ.. ఉచిత దర్శనంతో పాటు అందరికీ ఆ దేవదేవుని దర్శనం అందేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు.



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ ఎటువంటి ఇబ్బందీ లేకుండా దర్శనం పూర్తి చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కోటప్పకొండను రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కోటప్పకొండకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 18, ఫిబ్రవరి 2025

## శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.





**హైదరాబాద్:** ఇసుక అక్రమ రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఇసుక రీచ్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టకుండా చూడాలని సూచించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించారు.




**పిడుగురాళ్ల:** నాటకీయ పరిణామాల నేపథ్యంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది. వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో గురజాల టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చక్రం తిప్పారు. దీనితో పిడుగురాళ్ల మున్సిపాలిటీలో టీడీపీ శకం తిరిగి ప్రారంభమయినట్లయింది. పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ గా ఉన్నం భారతి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియకు 17 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. 30వ వార్డు కౌన్సిలర్ గా ఉన్న ఉన్నం భారతికి, మిగిలిన కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో లొంగిపోయిన ఇద్దరు నిందితులు

**గన్నవరం:** టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఇద్దరు నిందితులు లొంగిపోయారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో మొత్తం 88 మంది నిందితులు ఉండగా.. వారిలో జానీ, కలామ్ అనే వ్యక్తులు గన్నవరం పోలీసులు ఎదుట లొంగిపోయారు.

## ప్రతి గంటకు ప్రయాగ రాజ్ 1,000 వాహనాలు!

ప్రయాగ్ రాజ్ లోని జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో ప్రయాగ్ జ్ సరిహద్దులో ఉన్న మధ్యప్రదేశ్లోని రేవాలో వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతి గంటకు దాదాపు 1,000 వాహనాలు ప్రయాగ్ జ్ వైపు కదులుతున్నాయని, అదే సమయంలో దాదాపు 800 వాహనాలు అక్కడి నుంచి తిరిగి వస్తున్నాయని అధికారులు తెలిపారు. భారీ ట్రాఫిక్ కారణంగా సరిహద్దు ప్రాంతంలో అడ్మినిస్ట్రేషన్ పరంగా అప్రమత్తంగా ఉండాలన్నారు



## మహిళల భద్రతకు ప్రత్యేక వాచ్

(సుమన్ దుర్గం)

మహిళలపై నేరాలు అధికమవుతున్న నేపథ్యంలో వారి భద్రత కోసం తమిళనాడు యువకుడు రామకిషోర్ వాచ్ రూపొందించారు. "దాడి జరుగుతున్నప్పుడు బాధితురాలు



వాచ్పై ఫింగర్ ప్రింట్వేసి ఆగంతకుడికి తాకించగానే..5 కిలోవాట్ల కరెంట్ అతడికి ప్రసరించి షాక్తో అచేతన స్థితిలోకి వెళ్లిపోతాడు. గడియారం సెల్ఫోను అనుసంధానమై ఉన్నందున తల్లిదండ్రులు, పోలీసులకు బాధితురాలు ఎక్కడ ఉందనే సమాచారం వెళ్లిపోతుంది. ఇందులోని బ్యాటరీని అరగంట పాటు ఛార్జ్ చేసుకుంటే సరిపోతుంది.

# రాహుల్ గాంధీ అసలు పేరు రాహుల్ ఖాన్

**మొదటి పేజీ తరువాయి..**

మార్చడం.సోనియా, రాహుల్ గాంధీ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలి.

తెలంగాణలో గాండ్ల కులం బీసీ జాబితాలో ఉంది. ఇది మోదీ రాజకీయాల్లోకి రాకముందే ఉన్న విషయం. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అవాస్తవాలు పలకడం మానుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలోని కరీంగనర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ చాలామంది రెడ్డి కులస్తులు.. రెడ్డి గాండ్ల అని పేరు పెట్టుకుని బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నరు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి.

సీఎం రేవంత్ రెడ్డి పుణ్యమా అంటూ తెలంగాణ రాజకీయాల్లో సబ్జెక్ట్ కంటే సొల్లు రాజకీయాలు ఎక్కువయ్యాయి. మేనిఫెస్టో హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా, హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్, కుల గణన, రాజకీయ గణన వంటి అంశాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ గారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. కుల అహంకారంతో రేవంత్ రెడ్డి, మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇది తీవ్రంగా ఖండించదగిన విషయం. మోదీకి రేవంత్ రెడ్డి అడ్డొచ్చినా, రేవంత్ రెడ్డికి మోదీ అడ్డొచ్చినా, నష్టపోయేది రేవంత్ రెడ్డియే. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి హుందాగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

మోదీ ఎప్పుడూ తాను బీసీ అని చెప్పలేదు. ఆయన "మోదీ కా పరివార్" అని, దేశమంతా తన కుటుంబమేనని చెబుతారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని ప్రధానమంత్రిగా చేసిన ఘనత బీజేపీదే. ప్రధాని మోదీ కులాన్ని ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి చులకనగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకుల తీరుతో భవిష్యత్తులో మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ కులాలను ప్రస్తావించే దుర్భాగ్యమైన పరిస్థితి భారతదేశానికి రాకూడదు.

రాజకీయ విమర్శలు వేరు, వ్యక్తిగతంగా అవహేళన చేయడం వేరు. మోదీగురించి అవహేళనగా మాట్లాడిన వారు చివరకు ఏమయ్యారో తెలుసుకోవాలి. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మోదీ గారి చదువు, డిగ్రీ గురించి అవహేళనగా మాట్లాడారు. చివరికి తీహార్ జైలుకు వెళ్లారు. ఢిల్లీ ప్రజలు, ఓటర్లు కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవిని ఊడ్చేశారు. ఈ విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి.

కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా మోదీ గురించి, పేదరికం గురించి అవహేళన చేశారు. ఇప్పుడు ఆయన అరణ్యమాణ్యాలు తిరుగుతున్నారు. మోదీ కులం "తెలి". తెలంగాణలో గాండ్ల కులంగా పేర్కొంటారు. బీసీ రిజర్వేషన్లు అమలైనప్పుడు గాండ్ల కులం బీసీ జాబితాలోనే ఉంది. అది మోదీ రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఉంది. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాక .. మోదీజీ బీసీ కులంగా కన్వర్ట్ అయ్యారంటూ విమర్శలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన పేరిట రాజకీయ గణన చేస్తోంది. 1931లో బ్రిటీష్ హయాంలో బీసీల సంఖ్య 52% గా ఉండేది. ఇప్పుడు బీహార్ కుల గణనలో 63%గా ఉంది. మండల్ కమిషన్ ద్వారా దేశం మొత్తంలో శాంపిల్ సర్వే చేసినప్పుడు బీసీల సంఖ్య 53 శాతంగా ఉంది. మొన్న బీహార్ రాష్ట్రంలో కులగణన చేసినప్పుడు అందులో బీసీల సంఖ్య 63 శాతంగా ఉంది. తెలంగాణలో బీసీల సంఖ్య తగ్గించి, వారిని రాజకీయంగా దెబ్బ కొట్టే కుట్ర జరుగుతోంది.

మున్నూరు కాపులు 12 లక్షల మంది మాత్రమే ఉన్నారా? గౌడ్ సామాజిక వర్గం సంఖ్య 23 లక్షల నుంచి 16 లక్షలకు తగ్గిందా? గొల్లకురుమల సంఖ్యను 18 లక్షలకు కుదించారు. రజకులు, వడ్డెర కులస్తుల సంఖ్యను తక్కువగా చూపించి, బీసీల సంఖ్యను తగ్గించడానికి కుట్ర చేస్తున్నారు. ముస్లింలను కొత్తగా బీసీలుగా ప్రకటించి, బీసీలకు రావాల్సిన హక్కులను, రిజర్వేషన్లను హరిస్తున్నారు.

స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదనను నెహ్రూ గారు తిరస్కరించారు. ఇందిరా గాంధీ హయాంలో బీసీ కమిషన్ ఏర్పాటుపై ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ అమలును వ్యతిరేకించారు. యూపీఏ హయాంలో సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సస్ తీసుకురాలేదు.కాంగ్రెస్ బీసీలను ఎప్పుడూ పట్టించుకోలేదు. బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో 61% మంది కేంద్ర మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందినవారు. తెలంగాణలో ముస్లింలు ఇప్పటికే 24% రిజర్వేషన్లు పొందుతున్నారు. బీసీ–ఈ కింద 4%, బీసీ–బీ కింద విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయి. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అనేకసార్లు స్పష్టం చేసింది. మోదీ ప్రభుత్వం 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చింది. అందులో ముస్లింలు కూడా ఉన్నారు.

రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి.

బీసీలను చులకన చేసి మాట్లాడడం ఆపాలి. మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం బీజేపీ సహించదు. తెలంగాణ ప్రజలు ఈ తప్పుడు రాజకీయాలను మన్నించరు.

# తునిలో కూటమి ప్రభుత్వ దారుణ దౌర్జన్యం

- ప్రజాస్వామ్యం ఖూనీ. ప్రభుత్వ తీరు అత్యంత హేయం
- కాకినాడలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు

**కాకినాడ:** మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని వైయస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆక్షేపించారు. తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో ఆ పార్టీల శ్రేణులు వ్యవరించిన తీరు అందుకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన వెల్లడించారు. పోలీసులు సాయంతో కౌన్సిలర్లను ఎత్తుకుపోయే కార్యక్రమం చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

మున్సిపల్ ఛైర్మన్ ఇంటిలో ఉన్న వైయస్సార్సీపీ కౌన్సిలర్లను తీవ్ర భయభ్రాంతులకు గురి చేయడంలో పాటు, మున్సిపల్ ఛైర్మన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి.. విధ్వంసాన్ని సృష్టించారని ఆగ్రహించారు. దీనికి పోలీసులు అండగా నిలవడం అత్యంత దురదృష్టకరమని కాకినాడలో



మీడియాతో మాట్లాడిన కన్నబాబు అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షకులమని కబుర్లు చెబుతున్న కూటమి నేతలు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక కోసం ఇంత దారుణంగా తెగబడ్డం చూస్తుంటే రాష్ట్రంలో అసలు రాజ్యాంగం పని చేస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ నేతలు కొత్తగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాసుకుని దాన్నే అమలు చేస్తారా? అని నిలదీశారు. పరిస్థితి ఇలాగే ఉంటే రేపు కచ్చితంగా వైఎస్సార్సీపీ శ్రేణులన్నీ తుని వెళ్లి టీడీపీ దుర్మార్గాలను అడ్డుకోవడం ఖాయమని కన్నబాబు తేల్చి చెప్పారు.

తునిలో ఇంత ఉద్రిక్త వాతావరణం ఉన్న నేపథ్యంలో స్థానిక అధికారుల మీద ఎన్నికలు వదిలేయకుండా, జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వయంగా తుని వెళ్లి ఎన్నికలను పర్యవేక్షించాలని కన్నబాబు డిమాండ్ చేశారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీస్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు కూడా కౌన్సిలర్లను ఇళ్ల నుంచి తీసుకు రావడంతో పాటు, ఓటింగ్ పూర్తై వారు తిరిగి ఇళ్లకు చేరే వరకు బాధ్యత తీసుకోవాలని కోరారు.

ఒక మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవి కోసం ఇంతగా దిగజారాలా? అని గట్టిగా నిలదీసిన కురసాల కన్నబాబు, డాంబికాలు పలుకుతున్న కూటమి నేతలు ఈ రకమైన చర్యల ద్వారా ప్రజస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని గుర్తు చేశారు. యనమల రామకృష్ణుడు వంటి సీనియర్ నేత ఇలాంటి వాతా వారణాన్ని ప్రోత్సహిస్తున్నారా? అని సూటిగా ప్రశ్నించారు. తునిలో ఇకనైనా మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక శాంతియుతంగా జరిగేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి కన్నబాబు విజ్ఞప్తి చేశారు.

## కోర్టులో లొంగిపోయిన నందిగం సురేష్

**సత్తెనపల్లి:** వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ సత్తెనపల్లి కోర్టులో లొంగిపోయారు. 2020లో అమరావతి ఉద్యమం సమయంలో అమరావతి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న కేసులో ఆయన కోర్టుకు వచ్చారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ ఆయనపై మహాలక్ష్మి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు మేరకు నందిగం సురేశ్, లేళ్ల అప్పిరెడ్డితో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కేసు విచారణలో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలోనే నందిగం సురేశ్ కోర్టులో లొంగిపోయారు.



## టీడీపీ కూటమి అరాచకాలపై పోరాటం చేస్తాం

- వైయస్ జగన్ చూపిన మార్గంలోనే తిప్పి కొడతాం
- చంద్రబాబుకి విలువలు, సిద్ధాంతాలు లేవు
- అధికారమే పరమావధి. రాజ్యాంగంపై గౌరవం లేదు
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి స్పష్టీకరణ

**నరసరావుపేట:** మున్సిపల్ ఎన్నికల్లో అనైతిక గెలుపు కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం అరాచకంగా వ్యవషహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ కూటమి అరాచకాలపై పోరాటం చేస్తామని, తమ పార్టీ అధినేత వైయస్ జగన్ చూపిన మార్గంలోనే తిప్పి కొడతామని నరసరావుపేటలో మీడియాతో మాట్లాడిన కాసు మహేష్‌రెడ్డి వెల్లడించారు.



రాజ్యాంగాన్ని గౌరవించి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పాటిస్తారో లేదో చూద్దామని వేచి చూసిన ప్రజలకు.. ఆయన ఈ ఎన్నికలతో తన విధానాలేంటో చూపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని వైయస్సార్సీపీ కౌన్సిలర్ల ఇళ్లు కూల్చివేయడం, దాడులు చేయడం, కిడ్నాప్ చేయడం చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారు.

గతంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు మినహా మొత్తం మున్సిపాలిటీలను వైయస్సార్సీపీ క్లీన్ స్వీప్ చేసింది. తాడిపత్రిలో మెజారిటీకి ఒకే సీటు తక్కువగా వచ్చింది. నాడు జగన్ కావాలనుకుంటే, ఈజీగా ఆ మెజారిటీ సాధించి, అక్కడ కూడా వైయస్సార్‌సీపీ గెల్చేలా చేయొచ్చు. కానీ, ఆయన ఆ పని చేయకపోవడంతో, అక్కడ టీడీపీ ఛైర్మన్ పదవి దక్కించుకుంది. ఈ విషయాన్ని స్వయంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి కూడా అంగీకరించారు.

పిడుగురాళ్లలో మొత్తం 33 స్థానాల్లో వైయస్సార్సీపీ క్లీన్ స్వీప్ చేసింది. కానీ నేడు పోలీసులును అడ్డం పెట్టుకుని దాడులు, దౌర్జన్యాలు కిడ్నాప్‌లు చేసి వైస్ ఛైర్మన్ పదవి దక్కించుకున్నారు. 29వ వార్డు కౌన్సిలర్ సైదావలికి సెల్యూట్ చేస్తున్నా. ప్రలోభాలకు గురి చేసినా, తప్పుడు కేసులు పెట్టినా, ఆఖరికి కష్టపడి కట్టుకున్న ఇంటిని, ఆయన బంధువు ఇంటిని కూల్చివేసినా టీడీపీకి మద్దతిచ్చేది లేదని తేల్చి చెప్పాడు. సైదావలి లాంటి కార్యకర్తలే జగన్‌కు శ్రీరామ రక్ష. వారిని పార్టీ పరంగా అన్నివిధాలా ఆదుకుంటాం.

ఎవరెవరు బెదిరిస్తున్నారో, రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారో అందర్నీ గుర్తుంచుకుంటాం.ఎవర్నీ వదిలిపెట్టం. చట్ట విరుద్ధంగా పని చేస్తూ, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న పోలీసులందర్నీ గుర్తుంచుకుంటాం.

**కెసిఆర్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల వద్ద గల యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కేక్ కట్ చేసి కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు,రవీంద్ర కుమార్ నాయక్ , రాష్ట్ర నాయకులు తిప్పని విజయసింహారెడ్డి, భారీగా పాల్గొన్న పార్టీ కార్యకర్తలు.**



## వైద్యులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సుభాష్
- సిబ్బంది హాజరు పట్టీని తనిఖీ చేసి అసహనం వ్యక్తం చేసిన మంత్రి సుభాష్
- రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా
- విధులకు గైర్హాజరైన సూపరింటెండెంట్ సహా వైద్యులకు మెమోలు జారీ చేయాలని మంత్రి సుభాష్ ఆదేశాలు
- మంత్రి ఆకస్మిక తనిఖీతో ఉరుకులు పరుగులు పెట్టిన సిబ్బంది

**రాజమండ్రి:** ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. సోమవారం రాజమండ్రి లోని ఈఎస్ఐ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఉద్యోగుల హాజరు పట్టిను పరిశీలించి సక్రమంగా విధులకు కాని, గైర్హాజరైన ఉద్యోగుల తీరుపై మండిపడ్డారు.



రోగులకు అందాల్సిన సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే తీవ్రస్థాయిలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, మరి కొంతమంది సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరుకాని ఉద్యోగులకు చార్జ్ మెమోలు ఇవ్వాలని ఆదేశాలు జరిచేశారు. పనితీరు మార్చుకోకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తొలుత ఈఎస్ఐ హాస్పిటల్‌కి చేరుకున్న మంత్రి సుభాష్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పారిశుధ్యం నిర్వహణ, సిబ్బంది రోగులు పట్ల అనుసరిస్తున్న తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిని క్షుణంగా పరిశీలిచారు. కొంతమంది సిబ్బంది విధులకు డుమ్మా కొట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తుందని, దీనిలో భాగంగా రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రోగుల సౌకర్యార్థం ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలు త్వరలోనే సమకూరుస్తామని హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 18, ఫిబ్రవరి 2025





ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాను గెలిపించాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం చల్లపల్లి మండలం మంగళాపురంలో కూటమి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు.

# మోడీకి ధీటైన లీడర్ ఈ దేశంలోనే లేడు

- 30ఏళ్ల వరకు బీజేపీ ని దింపే నాయకుడే లేదు
- అక్కడా.., ఇక్కడా బీజేపీ సర్కార్ ఉంటేనే అభివృద్ధి
- తెలంగాణలో కాషాయ జెండా ఎగరేద్దాం
- ముసాపేటలో పార్టీ కార్యకర్తలకు ఎంపీ. డికె అరుణ దిశా నిర్దేశం
- దేవరకద్ర నియోజకవర్గం మూసాపేటలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం
- పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ దోకూరి పవన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు
- ఎంపీ. డికె అరుణ సమక్షంలో బీజేపీ లో చేరిన మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ లీడర్ భాస్కర్ చంద్ర 100 మంది ఆయన అనుచరులు



**దేవరకద్ర:** మోదీకి పోటీ ఎవరు? వచ్చే 30ఏళ్ల వరకు బీజేపీ ని దింపే నాయకుడే లేదు. ప్రతిపక్షాల్లో మోడీకి ధీటైన లీడర్ ఈ దేశంలోనే లేదు.తెలంగాణలో బీజేపీ అధికారంలో రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నది. కాంగ్రెస్ మోసం చేసిందని మరో సారి బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోస పోతారు. అక్కడా.., ఇక్కడా బీజేపీ సర్కార్ ఉంటేనే అభివృద్ధి. ప్రజల్లోకి ఆ విషయాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే.

రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకోసం, మన పిల్లల భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించుకోవాలి. పేద ప్రజల అభివృద్ధి కోరుకునే వ్యక్తి మన ప్రధాని మోదీ. అందుకే మూడో సారి మోడీని ప్రధానిగా దేశ ప్రజల గెలిపించారు. తెలంగాణ బీజేపీకి ఇంత ఆదరణ వచ్చిందంటే ఆది ప్రధాని మోదీ వల్లే.

నమ్మి ఓట్లేస్తే కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. pm అవాస్ యోజన కింద కేంద్రం నిధులు ఇస్తే ఇదిరమ్మ ఇళ్ల పేరు పెడతారా? ఆ ఇళ్లకు ఇస్తున్న రూ.5 లక్షలలో 75% కేంద్రానివే. అబద్దాల మీద కాదు ప్రజల విశ్వాసం గెలవాలని మా ప్రధాని మోదీ చెప్పారు. డబు ల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అని ఎన్నికల్లో మేము చెప్తే నమ్మలేదు. కానీ కాంగ్రెస్ మాటలు నమ్మి ఇవాళ మోసపోయారు.

బీజేపీని గెలిపిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం.మా పాలన రోల్ మోడల్ అంటూ మహారాష్ట్ర ఢిల్లీకి వెళ్లి గప్పాలు కొట్టినా ప్రజలు నమ్మలేదు. అందుకే మహారాష్ట్ర లో, ఢిల్లీలో కాంగ్రెస్ కు ప్రజలు గుండు సున్నా ఇచ్చారు. కాంగ్రెస్ కు ఓట్లు సీట్లు కావాలి, ప్రజల అవసరాలు, అభివృద్ధితో పని లేదు. అందుకే ఎన్నికలు వచ్చినప్పుడల్లా కాంగ్రెస్ కొత్త డ్రామాలు ఆడుతుంది. గతంలో మతాల మధ్య గొడవలు పెట్టారు., ఇప్పుడు కులగణన అంటూ కాంగ్రెస్ కులాల మధ్య చిచ్చు పెడుతోంది .



## జీవితంలో పరిపూర్ణత సాధించడానికి మేలైన మార్గం ధ్యానం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** ప్రతిఒక్కరి జీవితంలో పరిపూర్ణత సాధించడానికి మేలైన మార్గం ధ్యానమేనని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తానూ ధ్యానం మొదలు పెట్టిన తర్వాతే జీవితంలో నిజమైన అభివృద్ధిని, మార్పును చూశానని తెలిపారు. బ్రహ్మకుమారి సమాజం ద్వారా నేర్చుకున్న రాజయోగ జీవితంలో తనకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు.

ఇసుకవాగు బజార్‌లో బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శివ జయంతి మహోత్సవం నిర్వహించారు. ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. కష్టాలను ఎలా అధిగమించా లనేది ధ్యానం, బ్రహ్మ కుమారీల ద్వారానే నేర్చున్నట్టు తెలిపారు. శివబోధలు గురించి అందరికీ తెలియజేయా ల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే కొండపై రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణం పూర్తి చేసి అక్కడ బ్రహ్మ కుమారీలతో కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని తన కోరికగా తెలిపారు.

## ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి

- సంతాపం ప్రకటించిన కందుల దుర్గేష్




**గుంటూరు, మహానాడు:** వ్యవసాయ కూలీలు పనులకు వెళ్తూ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలిచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధా కరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 'జీబీఎస్'పై ఎలాంటి ఆందోళన వద్దు


- మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు, మహానాడు:** జీబీఎస్ వ్యాధిపట్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మెడిసిన్స్, ఇంజక్షన్లు అందు బాటులో ఉంచాలని సూచించారు. కార్డియాలజీ, న్యూరాలజీ జనరల్ మెడిసిన్ విభా గాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.



జీబీఎస్ వ్యాధి గురించి వివిధ జిల్లాల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో దానికి అత్యవసరమైన ఇమ్యూనోగ్లో బ్యూలిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించాలన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. జీబీఎస్ వ్యాధి కాళ్లలో ప్రారంభమై పై వరకు వ్యాపిస్తుందన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగత్తగా ఉండాలని మంత్రి సూచించారు. తిమ్మిర్లు, నడవలేని స్థితిలో ఉంటే ప్రభుత్వ ఆస్పత్రికి రావాల న్నారు. షుగర్ రోగులకు అవసరమైన ఇన్సులిన్ ఇంజక్షన్, హీమోఫిలియా రోగులకు అవసరమైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ కూడా అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో పెట్టుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.

గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న వారికి అవసరమైన టేనెక్ట్ ప్లే ఇంజక్షన్లు విస్తృతంగా స్టాక్ ఉంచుకోవాలన్నారు. మామూలు మార్కెట్లో వీటి ధరలు అందరికీ అందుబాటులో ఉండవని ప్రాణాలు నిలబెట్టే ఈ ఇంజెక్షన్ల ను నిరుపేదలకు అందుబాటులో ఉంచడానికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలు సిద్ధంకావాలన్నారు. జీబీఎస్ కేసులు ఇతర జిల్లాల్లో నమోదవు తున్నందున దానికి సంబంధించి అవగాహన కూడా కల్పించాలని ఆయన సూచించారు.



భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ జన్మదిన సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు

# వంశీ బయటకు వచ్చేది ఎప్పుడు?

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ అరెస్టయి ప్రస్తుతం ఆయన విజయవాడలోని సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఆ పార్టీ కార్యకర్త సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి.. బెదిరించి.. ఆయనతో కేసు వెనక్కి తీసుకునేలా వత్తిడి చేశారన్న అభియోగాలతో పోలీసులు వంశీని అరెస్టు చేశారు. అయితే.. ఏదో ఒకరకంగా.. బెయిల్‌పై బయటకు తీసుకువచ్చేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. కానీ.. ఈ ప్రయత్నాలు జరుగుతుండగానే విజయవాడ పోలీసులు, గన్నవరం పోలీసులు సహా పలు ప్రాంతాలకు చెందిన స్టేషన్లలో మరిన్ని కేసులు నమోదవుతున్నాయి. తాజాగా గన్నవరం పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో చంద్రబాబు, నారా లోకేష్‌లపై అసభ్య పదాలతో దూషించిన వీడియోపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఇలాంటి కేసుల్లో చాలా మంది వైసీపీ నాయకులు జైళ్లలో ఉన్నారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా.. ఇలాంటి కేసునే ఎదుర్కొంటున్నారు.

ఇప్పుడు వంశీపైనా గతంలో నమోదైన కేసులతో పాటు.. తాజాగా మరికొన్ని కేసులు కూడా నమోదవుతున్నాయి. గన్నవరంలో ఇసుక దోపిడీపై ఇప్పటికే ఆయనపై రెండు కేసులు ఉన్నాయి. బెల్ట్‌షాపులను ప్రోత్సహించారన్న ఫిర్యాదులు కూడా గతంలోనే నమోదయ్యాయి. అదేవిధంగా గన్నవరంలో తమ ఆస్తులను వంశీ అనుచరులు లాక్కున్నారని.. వాటిని తిరిగి అప్పగించాలని.. తాజాగా టీడీపీ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆ ప్రాంత బాధితులు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదులను వెంటనే టీడీపీ నాయకులు పోలీసులకు చేరవేసి కేసు పెట్టాలని కోరారు. ఇలా.. వంశీపై లెక్కకు మిక్కిలిగానే కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇదే జరిగితే.. వంశీ ఒక కేసులో బయటకు వచ్చినా.. మరో కేసు వెంటనే ఆయనను లోపలకు తీసు కువెళ్లే అవకాశం కనిపిస్తోందని వైసీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

గతంలో టీడీపీ నేత, ప్రస్తుత ఎమ్మెల్యే చింతమనేని



ప్రభాకర్‌ను ఇలానే 12 కేసుల్లో 64 రోజులకుపైగా జైల్లో ఉంచిన విషయాన్ని వారే గుర్తు చేస్తుండడం గమనార్హం. దీనిని బట్టి వంశీ ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని అంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పేరాబత్తుల విజయమే అంతిమ లక్ష్యం

- మంత్రి సుభాష్, గన్ని కృష్ణలు విస్తృత ప్రచారం

**రామచంద్రపురం:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే అంతిమ లక్ష్యంగా కూటమి శ్రేణులంతా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ, రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులతో కలిసి మంత్రి సుభాష్ సోమవారం గ్రామ గ్రామాన విస్తృత పర్యటన చేపట్టారు.

ఈ పర్యటన ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. రామచంద్రపురం నియోజవర్గంలోని చోడవరం, మాలపాడు, అంబికాపల్లి అగ్రహారం, యనమదల, నరసాపురపు పేట, ఓదూరు, అన్నయ్య పేట, ద్రాక్షారామ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టి పట్టభద్రులైన ఓటర్లను కలిసి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. విద్యా వంతుడు, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు.

ద్రాక్షారామ, అన్నయ్య పేట గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యావంతులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలన్నారు. నిరుద్యోగం నిర్మూలన దిశగా స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఏపీ పేరుతో సుమారు 7 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం ద్వారా 4 లక్షలకు పైగా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ



మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి కోసం క్షేత్రస్థాయిలో సమ న్వయం చేసుకుంటూ ఓటర్లను చైతన్య పరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్ కంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత ఎక్కువ రావాలని ఆకాంక్షించారు. ప్రతిష్టా త్మకంగా జరిగే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞులైన ఓటర్లు అభివృద్ధిని చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా కేసీఆర్ జన్మదిన సంబురం

- కార్యకర్తలతో పోటెత్తిన తెలంగాణభవన్
- తలసాని నేతృత్వంలో ఏర్పాట్లు జోర్దార్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు హాజరైన అతిథులకు డప్పు చప్పుళ్ళు, గిరిజన మహిళల నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.

కేసీఆర్ 71 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 71 కిలోల భారీ కేక్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీమంత్రులు హరీష్ రావు లు ఎమ్మెల్సీ మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, RS ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపి కవిత, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ తదితరు లతో కలిసి కట్ చేశారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమం, రాజకీయ నేపధ్యాన్ని వివరించేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన, వీడియో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించే వీడియోను నేతలు ఎంతో ఆసక్తితో తిలకించారు. కళాకారుల ఆటపాట ఆహుతులను ఆకట్టుకుంది.

జన్మదిన వేడుకలకు వివిధ నియోజకవర్గాల ఇంచార్జి లు, మాజీ చైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రజిని, గజ్జెల నాగేష్, కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లతో పాటు నగరం నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీల మృతి

**గుంటూరు, మహానాడు:** జిల్లాలోని చేబ్రోలు మండలం నారా కోడూరు బుడంపాడు గ్రామాల మధ్య సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మహిళలు మృతి చెందగా డ్రైవర్ తో సహా మరో తొమ్మిది మంది గాయాల పాలయ్యారు. మృతులు శుద్ధపల్లి గ్రామానికి చెందిన అరుణ(39), నాంచారమ్మ(40), సీతారావమ్మ (41)గా గుర్తించారు. వీరంతా వ్యవసాయ కూలీలు. వీరంతా నీరుకొండ గ్రామంలో మినపకాయ కోసేందుకు వెళుతున్నట్టు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ కోటేశ్వరరావు ఎస్సై వెంకటకృష్ణ విచారిస్తున్నారు.

### సీఎం చంద్రబాబు విచారం

గుంటూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. కూలీలతో వెళ్తున్న ఆటోను బుడంపాడు సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గరు వ్యవసాయ కూలీలు మృతి చెందడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కూలీపనుల కోసం వెళ్తున్న మహిళలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమన్నారు. మృతులు అరుణకుమారి, నాంచారమ్మ, సీతారావమ్మ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటా మని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### ప్రమాద వార్త కలిచివేసింది : మంత్రి లోకేష్

గుంటూరు జిల్లా నారాకోడూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళా వ్యవసాయ కూలీలు దుర్మరణం పాలవ్వడం కలిచివేసింది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను అధికారులు తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### మంత్రి మండిపల్లి దిగ్భ్రాంతి

గుంటూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముగ్గురు మహిళలు మృతి బాధాకరం. కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలి. ప్రమాదంలో గాయపడిన వారికి జీజీహెచ్‌లో మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 18, ఫిబ్రవరి 2025||



హైదరాబాద్: రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్‌కు జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక స్కోచ్సిల్వర్ అవార్డు లభించిన సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటా
- ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



గుంటూరు, మహానాడు: జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాద ఘటనపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దిగ్భ్రాంతి చెందారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. స్థానిక జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ధూళిపాళ్ళ పరామర్శించారు. పోస్ట్ మార్టం త్వరగా ముగించి మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పజెప్పాలని జీజీహెచ్ సూపరెంటెండెంట్‌ను కోరారు. బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా, బుడంపాడు–పొన్నూరు రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలని కేంద్రాన్ని కోరామన్నారు.



### పిడుగురాళ్ల మున్సిపాలిటీ
## అభివృద్ధికి కృషి

- గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మహానాడు: మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన 30 వ వార్డు కౌన్సిలర్ ఉన్నం భారతి ని ఎన్నుకున్నట్టు గురజాల శాసన సభ్యుడు ఎరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఇందుకు సహకరించిన చైర్మన్‌కి, కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 15 మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరాలని వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిసున్నట్టు పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమి సహజమని గడచిన అయిదేళ్ళలో వీరు కౌన్సిలర్లుగా అధికార పార్టీలో ఉన్న తమ వార్డులకు నిధులు ఇవ్వాలని కోరడం చూశానని అన్నారు. కూటమి సర్కారులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రతి వార్డులో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేస్తామని విధులు కూడా వచ్చాయని వెల్లడించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి విజయానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, మహానాడు: నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సమీక్షా సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట శ్యాసన సభ్యుడు చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు కృష్ణ–గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల విధి విధాలను తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు.



క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌ఛార్జీలు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను వివరించాలని కోరారు. 26వ తేదీ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లను 27వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికలను సమిష్టి కృషితో విజయవంతంగా జరుపుకొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పరిశీలికుడు మన్నవ మోహన్ కృష్ణ, డాక్టర్ సెల్ లీగల్ సెల్ సభ్యులు, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

సత్తెనపల్లి, మహానాడు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తెనపల్లి పట్టణం 13వ వార్డు దాసరి కోటేశ్వరరావు మాస్టర్ గృహం వద్ద సోమవారం ఉపాధ్యాయులు, ఎంప్లాయిస్ తో సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. పట్టభద్రులు, గ్రాడ్యుయేట్స్ అందరూ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి



బలపరిచిన అలపాటి రాజాకి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, వేములకొండ శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణ

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడి



అమరావతి, మహానాడు: గ్రామ, వార్డు సచివాలయాల రేషనలైజేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారిని ఏ,బీ,సీ కేటగిరీలుగా హేతుబద్ధీ కరిస్తామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ప్రకటించారు. సీనియర్ అధికారులతో కమిటీ వేసి సర్వీసు నిబంధనలు రూపొందిస్తామన్నారు. ఈ ప్రక్రియలో కొందరిని తొలగిస్తారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. మహిళా పోలీసుల విషయంలో శిశు సంక్షేమ, హోంశాఖలను సంప్రదించి నిర్ణయం తీసుకుంటామన్నారు.







## వైసీపీ కార్యకర్త చింతా శ్రీదేవి గుప్పిట్లో స్కూల్ స్థలం!

- పశువుల పాకలో పాఠశాల నిర్వహణ
- ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి కొలుసు పార్థసారథి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

మంగళగిరి, మహానాడు: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్వర్ణాంధ్ర నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వైసీపీ కార్యకర్త చింతా శ్రీదేవి ఆక్రమించుకోవడంతో.. పాఠశాలను పక్కన ఉన్న పశువుల పాకలో నిర్వహిస్తున్నారని.. దీనిపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. ఈ ఆక్రమణపై చర్యలు తీసుకొని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కర్రీ యోహాను టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌కు నేతలు మంత్రి కొలుసు పార్థసారథి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- కృష్ణా జిల్లా, గన్నవరం మండలం దావాజీ గూడెంకు చెందిన మోగల్ షాజా విజ్ఞప్తి చేస్తూ.. తమపై దాడి చేసిన వారి మీద కేసు పెడితే పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని.. దాంతో చర్చల పేరుతో తమను మరోసారి పిలిచి కాళ్లు చేతులు విరిగేలా తీవ్రంగా తమ ప్రత్యర్థులు కొట్టారని.. దీనిపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసింది.
- నంద్యాల జిల్లా, అవుకు మండలానికి చెందిన 19 ఏళ్ల వివాహిత విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఏడు నెలల క్రితం పెళ్లి అయ్యిందని.. తన భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని.. అదనపు కట్నం కోసం తనను చిత్రహింసలు పెడుతున్నాడని.. లెదర్ బెల్ట్ తో తనను వాతలు పడేలా కొట్టాడని.. తన భర్త దోమ పుల్లారెడ్డి అతని కుటుంబం వలన తనకు ప్రాణ హాణి ఉందని వాపోయారు.
- చిత్తూరు జిల్లా, బంగారు పాళ్యంకు చెందిన డి.భారతి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త చనిపోతే.. వైసీపీ నాయకుల అండతో కొంత మంది తన భర్త సంతకాలను ఫోర్జరీ చేసి తమ స్థలాన్ని ఆక్రమించుకున్నారని.. దీనిపై విచారించి తమ స్థలం కబ్జా నుండి విడిపించి తనకు న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసింది.
- పల్నాడు జిల్లా, దుర్గి గ్రామానికి చెందిన వారణాసి గోవిందయ్య గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి నుండి తనకు వాటాగా రావాల్సిన భాగాన్ని తన అన్న శ్రీనివాసరావు తన కూతుర్ల పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని.. దీనిపై విచారించి తనకు రావాలసిన భాగాన్ని తనకు వచ్చేలా



చూడాలని విజ్ఞప్తి చేశాడు.
- తాను అద్దంకిలో కొనుగోలు చేసిన భూమిని అమ్మిన అతని కుమారుడు కొంత ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని.. తాము కొనుగోలు చేసిన భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా సర్వేయర్ వచ్చి భూమిని కొలవడంలేదని.. దయ చేసి భూమిని కొలిచి హద్దులు ఏర్పాటు చేసి తమ భూమి కబ్జా కాకుండా చూడాలని పావులూరి విజయలక్ష్మి విన్నవించుకున్నారు.
- ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లి మండలం కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన వేమూరి సుబ్బారావు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో గత కొన్నేళ్ళుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని.. దయ చేసి తమ గ్రామంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశాడు.
- తమ భూమి వాస్తవంగా ఉండాల్సింది 3.39 సెంట్లు అయితే గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో 3.10 సెంట్లుగా తగ్గించి నమోదు చేశారని దీనిపై మళ్లీ సర్వే చేసి తమకు భూమి తమకు ఎక్కించి న్యాయం చేయాలని పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన బోడపాటి చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు.
- అనకాపల్లి జిల్లా రూరల్ మండల పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న స్వీపర్లు నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తాము 20 ఏళ్ళు నుండి స్వీపర్లుగా పనిచేస్తున్నామని.. తమకు కనీస



వేతనం కూడా ఇవ్వడంలేదని.. ఇచ్చే నాలుగు వేలలో మళ్ళీ రూ. 500 కట్ చేసుకుంటున్నారని.. దయ చేసి తమకు జీతం పెంచాలని వారు అభ్యర్థించారు.
- తన తండ్రికి ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాన్ని కంచాల శ్రీను అనే వ్యక్తి ఆక్రమించుకొని తమను ఇబ్బంది పెడుతున్నాడని.. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని.. దయ చూసి తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని కందుకూరుకు చెందిన మణికుమార్ నేతలకు ఫిర్యాదు చేశాడు.
- తమ స్వాధీనంలో ఉన్న భూమి కొంత కాలంగా బీడు భూమికాగా ఉండటంతో కబ్జాదారుల అక్రమ పట్టాదార్ పాసుపుస్తకాలు పుట్టించుకొని రికార్డుల్లో పేర్లు మార్చారని.. దయ చేసి దీనిపై విచారించి తమకు న్యాయం చేయాల్సిందిగా ఏలూరు జిల్లా దెందులూరు మండలం పెరుగుగూడెంకు చెందిన గారపాటి గాంధీ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి

- శ్రీవారి దర్శన అనంతరం టీటీడీ చైర్మన్ కు హోంమంత్రి అనిత విజ్ఞప్తి

అమరావతి, మహానాడు: తిరుమల శ్రీవారిని హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు హోంమంత్రికి స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆశీర్వచనం చేసి.. ఆమెకు స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్టు హోంమంత్రి పేర్కొన్నారు. రథసప్తమి, బ్రహ్మో త్సవాల లాగే శివరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహి స్తామని స్పష్టం చేశారు.

### ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి

శ్రీవారి దర్శనానంతరం చైర్మన్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలోని చారిత్రాత్మక ఉపమాక వెంకన్నస్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని చైర్మన్ బీఆర్ నాయుడిని హోంమంత్రి అనిత కోరారు. 2017లో ఆలయాన్ని టీటీడీకి అప్పగించినా.. ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హోంమంత్రి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి నాడు సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించమని టీటీడీ ఛైర్మన్‌ను కోరినట్టు హోంమంత్రి తెలిపారు. ఉపమాక క్షేత్ర అభివృద్ధి కోసం గతంలో టీటీడీ ఈవో శ్యామలరావుకు కూడా హోంంత్రి వినతి పత్రం



సమర్పించారు. హోంమంత్రి అనిత విజ్ఞప్తిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉపమాక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్‌ను పిలిపించి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. ఈ విషయాన్ని హోంమంత్రి అనిత మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.

ఆగమ శాస్త్రం మేరకు ఆలయంపై నుంచి విమానాలు వెళ్లకూడదు. తరుచుగా విమానాలు వెళ్లడంపై విచారణ జరిపి స్తూన్నాం. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం అని హోం మంత్రి అనిత తెలిపారు.

### ఉపమాక ఆలయాన్ని దర్శించాలని టీటీడీ చైర్మన్‌ను ఆహ్వానించాం

రాబోయే మార్చి పదోతేదీన ఉపమాక వెంకన్నస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. లక్షన్నర మందికి పైగా భక్తులు ఉత్సవాలకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉపమాకలో స్వామి సన్నిధిలో 20 రోజులపాటు జరిగే జాతరలో అమ్మే మసాలదినుసుల ప్రత్యేకత గురించి టీటీడీ ఛైర్మన్ కు హోంమంత్రి వివరించారు. మసాలాదినుసులు రోజువారీ ఆహారంలో వినియోగించుకోవడం వలన అనారోగ్యం దరిచేరదని స్థానిక ప్రజల నమ్మకమని పేర్కొన్నారు.

ఉపమాక క్షేత్రంలో రాత్రులు శ్రీవారు అక్కడే సేదతీరుతారని ప్రశస్తి దేశంలో ప్రతిరోజూ వెంకన్నస్వామిని అభిషేకించే ఆలయం ఉపమాక ఒక్కటే అని ఆలయ విశిష్ఠతను తెలిపారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనం జరిగే ఆలయం కూడా ఉపమాకే అన్నారు. నారదమహాముని చేతుల మీదుగా ఆలయం ప్రారంభించబడినట్లు పురాణాలు చెబుతున్నాయని హోంమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు కూడా పాల్గొన్నారు.

## ఏపీ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు స్కోచ్ గోల్డ్ అవార్డు

- అధికారులు, సిబ్బందితో ఆనందాన్ని పంచుకున్న డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి

విజయవాడ, మహానాడు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డు ను గెలుచుకుంది. ఇండియా లో ఏ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు దక్కని గౌరవం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సొంతం చేసుకుంది. స్కోచ్ అవార్డు కమిటీ ఆహ్వానం మేరకు ఏపీ సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి శనివారం న్యూ ఢిల్లీ ఇండియా హాబిటేట్ సెంటర్ లో స్కోచ్ అవార్డు కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చర్ ద్వారా ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలో మాజీ సైనికులు, యుద్ధ వీరుల వీర మాతలు, వీర నారీలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం, ఈ–గవర్నెన్స్, పబ్లిక్ గ్రీవెన్స్‌ను త్వరితగతిన పరిష్కరించడం, ఇన్నోవేటివ్ ఇనీషియేటివ్స్ తదితర అంశాల్లో స్కోచ్ గోల్డ్ అవార్డు జ్యూరీ కమిటీ అవార్డు కోసం పోటీ పడిన అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ శాఖ ల పనితీరును సునిశిత పరిశీలన చేసి ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖకు అందించారు.

ఏపీ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి, అధికారులను రాష్ట్ర హోం, సైనిక సంక్షేమ శాఖ మంత్రి వంగలపూడి అనిత , కేంద్ర ప్రభుత్వ మాజీ సైనికుల సంక్షేమ శాఖ



కార్యదర్శి డాక్టర్ నితెన్ చంద్ర, కేంద్రీయ సైనిక్ బోర్డ్ సెక్రటరీ బ్రిగేడియర్ డి ఎస్ బసేరా, రాష్ట్ర హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ అభినందించారు.

అలాగే, సోమవారం విజయవాడ మొగల్రాజపురం లో ఉన్న రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలిసి స్కోచ్ గోల్డ్ అవార్డు గెలుపు ఆనందాన్ని డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి పంచుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం , ఉపాధి, పునరావాసం కోసం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పస్ ఫండ్ గా రూ .10 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హెచ్ ఆర్ డీ మినిస్టర్ నారా లోకేష్, హోమ్ మంత్రి వంగలపూడి అనిత, హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజీత్ ఎంతో కృషి చేస్తున్నారని వెంకట్ రెడ్డి కృతజ్ఞతలను తెలిపారు. అలాగే అవార్డు కోసం కృషి



చేసిన అధికారులను, సిబ్బందిని డైరెక్టర్ అభినందించారు. అదేవిధంగా అధికారులు, సిబ్బంది డైరెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి, కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ కార్యాలయ సహాయ సంచాలకుడు కెప్టెన్ డాక్టర్ సత్యప్రసాద్, అధికారులు బాలాజీ, భక్తవత్సల రెడ్డి, అనంతపురం ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ పి. తిమ్మప్ప, అధికారులు శిఖామణి, భాను ప్రకాష్ , సిబ్బంది పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
08
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 18, ఫిబ్రవరి 2025||

## జగన్ ఆర్థిక విధ్వంసం
# అంతా ఇంతా కాదు!

● మంత్రి లోకేష్ ఆరోపణ

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి సృష్టించిన ఆర్థిక విధ్వంసం అంతా ఇంతా కాదు.. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అందినకాడికి అప్పులు చేశారు. 58 ఏళ్లపాటు అందరు ముఖ్యమంత్రులు కలిపి చేసిన అప్పుపై 2019 నాటికి రూ.14,155 కోట్లు వడ్డీ చెల్లిస్తుండగా... జగన్ రెడ్డి పాలించిన ఐదేళ్ల కాలానికి... అంటే 2024 నాటికి అప్పులపై కట్టాల్సిన వడ్డీ రూ.24,944 కోట్లకు చేరింది. అంటే అందరు ముఖ్యమంత్రులు చేసిన అప్పుపై కట్టిన వడ్డీ కంటే ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసిన అప్పుపై కట్టే వడ్డీనే సుమారు రూ.11వేల కోట్లు అధికం. జగన్ రెడ్డి ఎంతటి ఆర్థిక విధ్వంసం


15. DETAILED STATEMENT OF REVENUE EXPENDITURE BY MINOR HEADS
(Figures in italics represent Charged expenditure)

| Heads | Actuals for the year 2020-21: State Fund Expenditure | Central Assistance (including CSS/CS) | Total | Actuals for 2019 - 20 | Percentage Increase(+)/ Decrease(-) during the year |
|---|---|---|---|---|---|
| (₹ in Lakh) | | | | | |
| Total- 2045 | 8,48.96 | – | 8,48.96 | 8,85.03 | (-)4.08 |
| Total- (iii) Collection of Taxes on Commodities and Services | – 7,99,38.53 | – | 7,99,38.53 | 9,23,06.34 | (-)13.40 |
| Total-(b) Fiscal Services- | 10,16,73.13 | – | 10,16,73.13 | 11,34,42.18 | (-)10.37 |
| (c) Interest Payments and Servicing of Debt- | | | | | |
| 2049 Interest Payments- | | | | | |
| 01 Interest on Internal Debt- | | | | | |
| 101 Interest on Market Loans | *1,68,59,51.76* – | – | 1,68,59,51.76 | 1,41,54,42.64 | 19.11 |
| 115 Interest on Ways and Means Advances from Reserve Bank of India | *83,05.29* – | – | 83,05.29 | 66,17.42 | 25.51 |
| 123 Interest on Special Securities issued to National Small Savings Fund of the Central Government by State Government | *10,89,81.11* – | – | 10,89,81.11 | 12,03,20.52 | (-)9.42 |
| 200 Interest on Other Internal Debts | *3,33,17.49* – | – | 3,33,17.49 | 3,87,41.16 | (-)14.00 |
| 305 Management of Debt | *51,43.29* – | – | 51,43.29 | 1,45,69.14 | (-)64.70 |
| Total- 01 | *1,84,16,98.94* – | – | 1,84,16,98.94 | 1,59,56,90.88 | 15.42 |
| 03 Interest on Small Savings Provident Funds etc.- | | | | | |

సృష్టించారో ఈ గణాంకాలే నిదర్శనం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.

# బీసీలకు వెన్నుదన్ను..ఆదరణ 3.0!

● గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి



**మంగళగిరి, మహానాడు:** బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0 పథకం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, బీసీల్లో వెలుగులు నింపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు.

ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి సవితతోపాటు, సంబంధిత అధికారులతో బీసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదరణ పథకాన్ని పునరుద్ధించాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకుగాను ఎన్డీయే ప్రభుత్వానికి బీసీ ప్రజలందరు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.... యావత్ బీసీ సమాజం దీనిపట్ల హర్షం వ్యక్తం చేస్తోంది. కూటమి పాలనలో బీసీలందరూ సంతోషంగా ఉన్నారు. కుల వృత్తులు చేసుకునే బీసీ సోదరులకు ఉండే పథకమే ఆదరణ పథకం. ఆదరణ పథకాన్ని మొట్టమొదటిసారిగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు.

బీసీల్లో ఎక్కువ మంది కుల వృత్తులు చేసుకుని జీవనం సాగించేవారే. వారు ఇంకా అభివృద్ధి చెందాలంటే వారికి ఆధునిక పనిముట్లు అవసరం. బీసీలకు ఆధునిక పనిముట్లు ఇస్తే వారు నైపుణ్యంతో ఇంకా బాగా అభివృద్ధి చెందుతారని చంద్రబాబు ఆశయం. వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలనేదే చంద్రబాబు ఆలోచన.

జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ఆదరణ పథకాన్ని ఎత్తేయటం జరిగింది. నేను ఉన్నాను... నేను విన్నాను... నేను కన్నాను అని చెప్పి జగన్ బీసీలకు ఏమీ చేయలేదు. బీసీ కులాలు అభివృద్ధి చెందాలంటే ఆదరణ పథకం ఉండాలి. జగన్ అది లేకుండా చేశాడు. పథకాలన్నీ రద్దు చేశారు. నిధులన్నీ డైవర్షన్ చేసేశారు. దీంతో రాష్ట్రం అభివృద్ధి చెందక కుంటుపడింది. జగన్ వచ్చాక రాష్ట్రంలో ప్రజలు అనేక బాధలు పడ్డారు. బీసీ వర్గా లకు చెందినవారిని అణగార్చారు. ఆదరణ పథకాన్ని రద్దు చేయడమే కాకుండా బీసీలను ఘోరాతి ఘోరంగా హింసించాడు. వారికున్న 30 పథకాల్ని నిర్దా క్షిణంగా రద్దు చేశారు. 75 వేల కోట్ల నిధుల్ని దారి మళ్లించాడు. స్వతంత్రం వచ్చిన తర్వాత బీసీలకు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎలాంటి అవకాశాలు లేని సందర్భంలో మొట్టమొదటి సారిగా అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలను ఆదుకున్నారు.

జగన్ 55 కార్పొరేషన్లు పెట్టాను అని చెప్పి డబ్బా కొట్టుకుని వాళ్లకు నిధులు ఇవ్వలేదు. చైర్మన్‌లను అవమానించడమే కాకుండా బీసీ సమాజాన్ని అవమానించిన మాట వాస్తవం కాదా? ఒక్క రూపాయి నిధులు ఇచ్చావా? కార్పొరేషన్లకి 55 కార్పొరేషన్ అని పెట్టి అవమానించినట్టు కాదా? ఆనాడు చెట్టుపై నుంచి కల్లుగీత కార్మికులు చనిపోతే పది లక్షలు ఇస్తానని చెప్పావు ఆనాడు చంద్రబాబు నాయుడు చంద్రన్న బీమా కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తే నేను పది లక్షలు ఇస్తానని చెప్పి పది రూపాయలు ఎవరికైనా ఇచ్చావా?





# మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



**ప్రయాగరాజ్(యుపి):** ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాల ంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు.



మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేం దుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.

# నారాకోడూరు ప్రమాదం విచారకరం

● క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ఇవ్వాలి
● వ్యవసాయ కూలీల మృతిపై కేంద్ర పెమ్మసాని చంద్రశేఖర్ సంతాపం



**గుంటూరు, మహానాడు:** బుడంపాడు నారాకోడూరు రహదారిపై సోమవారం జరిగిన ఘోర ప్రమాదం పట్ల గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తక్షణమే స్పందించారు. వేజెండ్ల మండలం సిద్ధపల్లి గ్రామానికి చెందిన వలస కూలీలు బుడంపాడు వద్ద సోమవారం ఉదయం మిరపకాయల పనికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం విదితమే. ఈ ఘటనపై విషయం తెలుసుకున్న వెంటనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నిమిత్తం భోపాల్ పర్యటనలో ఉన్న పెమ్మసాని స్పందిస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలని జిజిహెచ్ సూపరిండెంట్ యశస్వీ రమణకు ఆదేశించారు.

మృతి చెందిన ముగ్గురు వ్యవసాయ కూలీల కుటుంబాలతో పాటుగా క్షతగాత్రులను కూడా ప్రభుత్వం తరఫున తక్షణమే ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మికి సూచించడంతోపాటు ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీలు అరుణ, సీతారావమ్మ, నాంచారమ్మల మృతి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో పదిమంది ప్రయాణిస్తున్నారని తెలుసుకొని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. పరిమితికి మించి ప్రజలను తీసుకెళ్తున్న ఆటోలు, ఇతర వాహనాలపై చర్యలు తీసుకోకుండా రవాణా శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని అధికారులకు పెమ్మసాని గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో లోకేష్ దంపతుల పూజలు

- విశాలాక్షి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**వారణాసి(యూపీ):** పవిత్ర గంగానది ఒడ్డున కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. జ్యోతిర్లింగాల్లో ప్రసిద్ధిగాంచిన కాశీ విశ్వేశ్వరుని



ఆలయంలో లోకేష్ దంపతులు భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు విశ్వనాథుని ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించి, లోకేష్ దంపతులకు ఆశీర్వచనాలు చేశారు.

అనంతరం శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. అంతకుముందుకు వారణాసిలోని పురాతన




ఆలయాల్లో ఒకటైన కాలభైరవ స్వామి ఆలయాన్ని నారా లోకేష్, బ్రహ్మణి దంపతులు సందర్శించారు. విశ్వేశ్వరుని ఆలయ సందర్శన అనంతరం అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన కాశీ విశాలాక్షి ఆలయాన్నిలోకేష్ దంపతులు సందర్శించి పూజలు చేశారు. ఆది పరాశక్తి అవతారాల్లో నాలుగో అవతారంగా విశాలాక్షి దేవి కాశీలో అవతరించింది. ఈ సందర్భంగా విశాలాక్షి అమ్మవారికి లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.






# జేఈఈ మెయిన్స్‌లో.. 'గురుకులం'విద్యార్థుల ప్రతిభ

● సచివాలయంలో తల్లిదండ్రులతో మంత్రిని కలిసిన విద్యార్థులు
● అభినందించిన మంత్రి డోలా

**అమరావతి, మహానాడు:** జేఈఈ మెయిన్స్‌లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అభినందించారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం తమ తల్లిదండ్రులతో విద్యార్థులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను మిగతా విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని మరింత మంది జేఈఈలో ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి డోలా తెలిపారు. ప్రతీ సంక్షేమ, గురుకులాలు వసతి గృహాల్లో కూడా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ వసతి గృహాలకు నిర్వహణ నిధులు కూడా కేటాయించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.143 కోట్లతో హాస్టళ్లలో మరమ్మతులు చేస్తున్నామని వివరించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టు స్పష్టం చేశారు. ఈ ఏడాది 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యం, భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మంత్రి డోలా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం నాయక్, కార్యదర్శి లావణ్య వేణి, ఏపీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గియాన్ బరే సిండ్రోమ్ వ్యాప్తిపై అప్రమత్తత అవసరం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:**

గియాన్ బరే సిండ్రోమ్ (జీ.బీ.ఎస్) కేసుల నమోదు, కలకలం దృష్ట్యా నియోజకవర్గ వైద్యారోగ్య శాఖాధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రజలకు తగుసూచనలు సలహాలు అందించాలని మాజీమంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.



మహారాష్ట్రలో కలకలం సృష్టించిన సిండ్రోమ్ ప్రభావం, ఏపీలోనూ కనిపిస్తోందని ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, ప్రజల్ని అప్రమత్తం చేసి, సిండ్రోమ్ లక్షణాలపై వారికి అవగాహన కల్పించాలని పుల్లారావు ఆదేశించారు.

### ప్రతిష్ఠాత్మకంగా కోటప్పకొండ తిరునాళ్ళు

రాష్ట్ర పండుగ అయిన కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణను కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మహాశివరాత్రి నాడు కన్నులపండువుగా జరిగే ఉత్సవాల నాటికి అభివృద్ధి పనులన్నీ పూర్తికావాలని, వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన జిల్లా ఇంఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు అరవిందబాబుతో కలిసి ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యతపై పుల్లారావు కాంట్రాక్టర్ ను అడిగి వివరాలు రాబట్టి, పలుసూచనలు చేశారు.

# ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

● మంత్రి కందుల దుర్గేష్ పిలుపు

**విజయవాడ, మహానాడు:**
ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కూటమి శ్రేణులకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో విజయవాడలో సోమవారం జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. పట్టభద్రులైన యువత తమ తొలి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసేలా అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. 164 సీట్లతో కూటమి ప్రభుత్వం అద్భుతంగా సాధించిన ప్రజా విజయాన్ని, నేపథ్యాన్ని గుర్తుచేశారు.

నాడు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్న తరుణంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడుకోవాలంటే కూటమి ఏర్పాటుకావాలని అంకురార్పణ చేసి, ఎనిమిది నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో విజయానికి కారణమైన నాయకులు పవన్ కల్యాణ్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో వచ్చిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని దాన్ని ఐదేళ్ల పాటు కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజకీయంగా మంచి అనుభవం ఉందని, మంత్రిగా పనిచేసిన నేపథ్యముందన్నారు. పట్టభద్రుల సమస్యలనే కాకుండా సమాజంలోని అనేక సమస్యలపై మాట్లాడే ఓర్పు, నేర్పు ఉన్న నాయకులు ఆలపాటిని గెలిపించి శాసన మండలికి పంపించాలన్నారు. ఈ క్రమంలో శాసన మండలి సభ్యుడిగా తనకున్న అనుభవాన్ని వివరించారు. అర్థవంతమైన చర్చలకు వేదికగా శాసన మండలిని అభివర్ణించారు. అలాంటి శాసనమండలికి




ఆలపాటిని పంపించాలని తెలిపారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేళ్లలో ఛిన్నాభిన్నం చేసిందని, ప్రజలను, నిరుద్యోగులను, ఉద్యోగులను దగా చేసిందని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉద్యోగులకు నెల మొదటిరోజే జీతం అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన నాయకులు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 18, ఫిబ్రవరి 2025 ||




# పథకాల అమలుపై జిల్లాల వారీగా రేటింగ్

మొదటి పేజీ తరువాయి..

మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు.

### మొక్కుబడి పనితీరుతో మార్పు రాదు

అనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పని చేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితోపనిచేయాలని సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు.



శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్ధిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు.

### దీపం పథకం

దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్ధిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి...సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.

### ఆర్టీసీ సర్వీసులు

ఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలు దేరిందా...నిర్ధేశించిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు.

ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.

### చెత్త నుంచి కంపోస్ట్ తయారీ

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది.

2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్ సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.

### కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!

ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని....సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ పై కేవలం చర్చించడమే కాదని...పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని, అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు.

ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని....గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలని సిఎం స్పష్టం చేశారు. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు ఇస్తామని...వెనకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## లలిత్ సాగర్‌కు

# 'టైమ్స్ ఐకానిక్ అఫ్ హెల్త్‌కేర్' అవార్డు

- కిడ్నీ సర్జన్‌గా ఏపీలోనే టాప్ 5గా నిలిచిన వైద్యుడు
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతులమీదుగా అవార్డు ప్రదానం




**దర్శి, మహానాడు:** రాష్ట్రంలోనే యూరాలజీ వైద్యవిభాగ సేవలందించడంలో టాప్ 5 కిడ్నీ సర్జన్ గా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నిలిచారు. ఇందుకు టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్' అవార్డును డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దక్కించుకున్నారు. విశాఖపట్నంలో శనివారం రాత్రి జరిగిన 'టైమ్స్' మెగా కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఐకానిక్ లీడర్ హెల్త్ కేర్ పేరిట అత్యుత్తమ వైద్య సేవలందించిన వైద్యులకు టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతీ ఏటా ప్రతిభావంతులను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తుంది. ఇందులో భాగంగా టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్-2025ను కిడ్నీ (యూరాలజీ ) సర్జన్ డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందుకున్నారు.

ఈ అవార్డు అందుకోవడమనేది యూరాలజీ వైద్య విభాగం పట్ల ఆయన అంకితభావం, నైపుణ్యం, నిబద్ధతకు గుర్తింపు గా చెప్పుకోవచ్చు. వైద్యరంగంలో ప్రముఖ కిడ్నీ సర్జన్ గా సేవలందించడంలో నాణ్యతను మెరుగు పరచడానికి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి.

అవార్డు గ్రహీత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ.. పలువురు వైద్య ప్రముఖుల సమక్షంలో టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డును కేంద్రమంత్రి చేతుల మీదుగా అందుకోవడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం హయాంలోనే వైద్యులకు తగిన ప్రోత్సాహం కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి మంచి వాతావరణం ఏర్పడిందన్నారు. అందుబాటునే ఖరీదైన వైద్యాన్ని కూడా తక్కువ ఖర్చుతో అందించాలనే తన లక్ష్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సమర్థ నాయకుడైన నారా లోకేష్ లను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నట్టు చెప్పారు. డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సతీమణి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సైతం వైద్యరంగంలో అద్భుతమైన గుర్తింపును తెచ్చుకున్నారు.

ప్రస్తుతం ఆమె దర్శి నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఇంఛార్జిగా కూడా పనిచేస్తున్నారు. అవార్డు స్వీకరణలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తో పాటు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కుమారులు అక్షయ్ నంద, అభయ్ వర్ధన్ ఉన్నారు.

# రేవంత్ ఆడుతున్నది తొండి మ్యాచులు

మొదటి పేజీ తరువాయి..

మూడు పదవులను గడ్డి పోచలుగా త్యజించారు. తెలంగాణ ప్రజల్లో నమ్మకం కల్పించారు కేసీఆర్.

డిప్యూటీ స్పీకర్ పదవి, కార్యదర్శి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిండు. కేసీఆర్ మీద సంపూర్ణమైన విశ్వాసం ఉందని నాడు ప్రొఫెసర్ జయశంకర్ రావు అనేవారు. ఎంతో మంది మేధావులు కేసీఆర్ మీద విశ్వాసం ఉంచారు. ఆ నమ్మకాలను కేసీఆర్ నిలబెట్టిండు.

2001 నుంచి కేసీఆర్ తో పని చేసే అదృష్టం నాకు దొరికింది. తెలంగాణ కోసం ఎంతో శ్రమించారు. ఎన్నో బాధలు అనుభవించారు. ఉద్యమ సమయంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రకరకాలుగా బదనాం చేసేవారు. మొండి ధైర్యంతో పోరాటం చేసిండు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిండు. దట్ ఈజ్ కేసీఆర్. పదవులకు ఆశపడినా, కుంగిపోయినా, వెనక అడుగు వేసినా ఈరోజు మన తెలంగాణలో మనం ఉండే వాళ్లం కాదు.

తెలంగాణ వచ్చిందంటే అది కేసీఆర్ మొండి పట్టుదల, పోరాటం వల్లే. ఫిబ్రవరి 17 ఎంత ముఖ్యమో, నవంబర్ 29 కూడా అంతే ముఖ్యం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, అయితే తెలంగాణ జైత్ర యాత్ర లేదంటే నా శవయాత్ర అని చెప్పి ఆమరణ దీక్షకు దిగిండు. గాంధీజీ సత్యాగ్రహం, పొట్టి శ్రీ రాములు ఆమరణ దీక్ష చూసాం. కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధమై ఢిల్లీ పీఠాన్ని కదిలించారు. డిసెంబర్ 9, 2009 ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ దీక్ష ఫలితం. ఆయన దీక్ష చేయకుంటే ఈనాడు తెలంగాణ ప్రకటన వచ్చేదా? దీక్ష విరమించండి, మేము తెలంగాణ ప్రక్రియ ప్రారంభిస్తామని చిదంబరం ఫోన్ చేస్తే, కేసీఆర్ వినలేదు.

తెలంగాణ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన వస్తేనే దీక్ష విరమిస్తానని భీష్మించుకున్నడు కేసీఆర్. అప్పటికే 11 రోజులు అయ్యింది. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. కానీ పట్టుదల మాత్రం వదలలేదు. మీరే రాసి పంపండి అంటే, జయశంకర్ స్వహస్తాలతో రాసి ఢిల్లీకి పంపితే, దాన్నే చిదంబరం ఢిల్లీ నుంచి అనౌన్స్ చేసిండు. అట్ల తెలంగాణ తెచ్చుకున్నం. తెలంగాణ తేవడమే కాదు, తెలంగాణను కన్నబిడ్డ లెక్క చూసుకున్నడు కేసీఆర్

పదేండ్లలో కన్న బిడ్డ లాగా తెలంగాణను తీర్చిదిద్దారు.

తాగు నీరు, సాగు నీరు, విద్యుత్... అన్ని రంగాల్లో తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దారు. దేశానికి రోల్ మోడల్ గా చేశారు.కేసీఆర్ కు తెలంగాణకు ఉన్న బంధం తల్లి బిడ్డల బంధం, పేగు బంధం. 2020 మ్యాచులు ఆడుతున్న అని రేవంత్ అంటున్నడు. ఆయన ఆడుతున్నది తొండి మ్యాచులు. పైసల కోసం ఆడుతున్న మ్యాచులు. నీ మాటల్లో తొండి, హామీల అమల్లో తొండి. కానీ కలెక్షన్లలో మాత్రం 2020. దీపం ఉండంగనే ఇల్లు సక్కబెట్టుకోవాలని సదురుకుంటున్నవు. కేసీఆర్ టెస్టు, వన్ డే, 2020 ఏదైనా అద్భుతంగా ఆడుతడు.

ఎప్పుడు ఏది ఆడాల్నో కేసీఆర్ కు బాగా తెలుసు. అవసరం అయితే డిఫెన్స్ అడుతడు, అవసరం అయితే సిక్స్ లు కొడుతడు.

తెలంగాణ ప్రజలు ఏడికిపోయినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నరు. కూలీ పని చేసుకునే వాళ్ల దగ్గర నుంచి రోడ్ల మీద పోయే పిల్లల వరకు అందరూ కేసీఆర్ రావాలి అంటున్నారు. రేవంత్ పాలన బాగోలేదని తిడుతున్నరు. ఓటమి విజయానికి నాంది అంటరు. భవిష్యత్తులో మరో మూడు టర్ములు గెలవడానికి ఇది నాంది కాబోతుంది.

అందరూ కేసీఆర్ వైపు చూస్తున్నరు. ఒకడు తెచ్చినం అంటడు, ఇంకొకడు ఇచ్చినం అంటడు. కానీ తెలంగాణ వచ్చిందంటే, ఢిల్లీ కదిలిందంటే దానికి కారణం కేసీఆర్. కారణజన్ముడు కేసీఆర్.

# కలిసి ఉంటున్న వర్గాల మధ్య చిచ్చుపెట్టొద్దు!

### - రఘురామకృష్ణం రాజు

**ఉండి, మహానాడు:** కలిసిమెలిసి ఉంటున్న వర్గాల మధ్య చిచ్చు పెట్టాలనే ప్రయత్నాన్ని మానుకోవాలని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రేపల్లె శివ ప్రవీణ్ కుమార్ కు ఏపీ శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసన సభ్యుడు రఘురామకృష్ణం రాజు హితవు పలికారు. పీవీ సునీల్ కుమార్ చాలా ఉన్నత, విశాల భావాలను కలిగిన మాల వర్గానికి చెందిన గొప్ప అధికారి, మహోన్నత వ్యక్తి అంటూ, నిన్న మొన్నటి వరకు జైలులో ఉండి బెయిల్ పై ఇటీవల విడుదలైన విజయ్ పాల్ మాదిగ వర్గానికి చెందిన గొప్ప మహానుభావుడు అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఓ యూట్యూబ్ ఛానల్ లో చేసిన ప్రసంగంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎవరు ఏ వర్గానికి చెందిన వారన్నది ఎవరికి అవసరం లేదని రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేస్తే వారికి శిక్ష పడుతుంది. అంతే తప్పా ... మాల, మాదిగ వర్గానికి చెందిన వారైతే ఒక ఎంపీ ని తీసుకువెళ్లి చితక బాద వచ్చునని ఏ చట్టంలో రాసి ఉందా? అని రేపల్లె శివ ప్రవీణ్ ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

### స్వేరో పేరిట ప్రవీణ్, ఎయిమ్స్ పేరిట సునీల్ కుమార్ ఆర్గనైజేషన్స్ స్టార్ట్

స్వేరో పేరిట ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అంబేద్కర్స్ మిషన్ ఇండియా (ఎయిమ్స్) పేరిట పీవీ సునీల్ కుమార్ ప్రైవేట్ ఆర్గనైజేషన్లను స్థాపించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్ గైడ్లైన్స్ ప్రకారం ప్రైవేట్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అయినా కనీస అవగాహన లేకుండా బాధ్యతాయుతమైన ఒక ప్రభుత్వ పదవిలో కొనసాగుతూ, ప్రైవేట్ ఆర్గనైజేషన్స్ పెట్టకూడదనే కనీస జ్ఞానం లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పీవీ సునీల్ కుమార్లు సొంత సంస్థలను స్థాపించుకున్నా రన్నారు. ఇదే విషయమై అప్పట్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరో సంస్థ గురించి కూడా తాను డీఓపీటీకి లేఖ రాసినట్టు తెలిపారు.

ప్రవీణ్ కుమార్ బుద్ధిజం తీసుకున్నారని, బుద్ధ భగవానునిపై నమ్మకం మంచిదే.. కాదనడం లేదన్నారు. కానీ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే, మీ ఉద్దేశం తప్పని గతంలోనే నేను పార్లమెంటులో ప్రసంగించానని గుర్తు చేశారు. అలాగే డీవోపీటీకి ఫిర్యాదు చేశానని చెప్పారు. కారణాలు ఏవైనా ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేశారని, అనతి కాలంలోనే మూడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారన్నారు. రెండు, మూడు ఎన్నికల్లో రెండు మూడు పార్టీల తరపున పోటీ చేశారని పేర్కొన్న రఘురామకృష్ణంరాజు, పోటీ చేయడం తప్పు లేదని, అలాగే పార్టీ మారడాన్ని కూడా తాను తప్పు పట్టడం లేదన్నారు.

పార్టీ సిద్ధాంతాలు నచ్చనప్పుడు, తన ఆలోచనలను తారుమారు అయినప్పుడు పార్టీ మారారని పేర్కొన్న ఆయన, అది తప్పని తాను అనడం లేదన్నారు. నేను కూడా పార్టీ మారానని పేర్కొన్నారు. పార్టీలు మారినా ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని, ఈ టాఫిక్ కు, ప్రజలు మిమ్మల్ని తిరస్కరించడానికి సంబంధం లేదన్నారు. ఒక యూట్యూబ్ ఛానల్‌లో మీరు ఏమి మాట్లాడారో ఒక్కసారి మననం చేసుకోండి..రేపల్లె శివ ప్రవీణ్ కుమార్. సుప్రీం కోర్టు కేసు కొట్టేసిందా?, పీవీ సునీల్ కుమార్, విజయ్ పాల్ నన్ను కొట్ట లేదా??, అలా డాక్టర్ రిపోర్ట్ ఇచ్చిందా??? అంటూ నిలదీశారు.

ఆ డాక్టర్, ఇతర వైద్యులను ఎలా ప్రలోభ పెట్టిందోనన్న స్టేట్మెంట్ ఇటీవల సుప్రీంకోర్టుకు విన్నవించాం. ఇటీవల ఆ వైద్యురాలికి సుప్రీం కోర్టు నుంచి తాత్కాలికంగా ఉపశమనం లభించినప్పటికీ, ఇతర డాక్టర్లపై ఎంత ఒత్తిడి తీసుకువచ్చి, తప్పుడు నివేదికను ఇచ్చిందో న్యాయస్థానం దృష్టికి తీసుకు వెళ్ళినట్టు తెలిపారు. కస్టడీలో నన్ను ఎంత దారుణంగా హింసించారో, నా కాళ్ళను చూసి మెజిస్ట్రేట్ చలించి పోయారన్నారు. రెండు ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్య పరీక్షలను చేయించాలని మెజిస్ట్రేట్ ఆదేశించినప్పటికీ, వీరు మేనేజ్ చేసిన ఒకే ఒక ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లారని తెలిపారు. కోర్టు ఇవ్వమన్న సమయానికి కనీసం నివేదిక కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. అటువంటి పీవీ సునీల్ కుమార్ మీ దృష్టిలో రాష్ట్రపతి మెడల్ అందుకున్న గొప్ప మహానుభావుడు అంటూ మండిపడ్డారు. పీవీ సునీల్ కుమార్ కు ఒక మెడల్, మీకు ఒక మెడల్ రావడం చూస్తే, ఆ మెడల్స్ మీదే డౌట్ వస్తుందని అన్నారు.

### ఎకిమోసిస్ అంటే పశువుల వైద్యుడివైనా తెలియకపోవచ్చు

ఎకిమోసిస్ అంటే పశువుల వైద్యుడివైనా నీకు తెలియకపోవచ్చునని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఉద్దేశించి రఘురామ కృష్ణంరాజు అన్నారు. పశువుల కాళ్ళ మీద బలంగా కొడితే ఎకిమోసిస్ పెద్దగా ఉండకపోవచ్చునని, అందుకే, పశువుల వైద్యుడివైన నీకు తెలిసే అవకాశం లేదన్నారు. ఇంజురీస్ డ్యూ టు ఎక్స్టర్నల్ ప్రెషర్, ఎక్స్టర్నల్ ప్రెషర్ వల్ల రక్తం గడ్డ కట్టి, రక్తపు చారికలు వస్తే దాన్ని ఎకిమోసిస్ అంటారు ప్రవీణ్ కుమార్ అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. మిలటరీ ఆసుపత్రి ఇచ్చిన నివేదికలో ఎకిమోసిస్ గురించి స్పష్టంగా పేర్కొనట్టు తెలిపారు. మిలటరీ ఆసుపత్రి నివేదికను నీకు పీవీ సునీల్ కుమార్ ఇచ్చి ఉండకపోవచ్చునని, ఒకవేళ తెలిసినా మీరు కొన్ని వర్గాలను రెచ్చగొట్టడానికి మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉండవచ్చునని అన్నారు. ఒక్కసారి విచక్షణ జ్ఞానం ఉంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పీవీ సునీల్ కుమార్, మీ సొంత ఛానల్లో మీరు మాట్లాడిన వీడియో కింద కామెంట్లు చూస్తే సిగ్గుతో తలదించుకోవలసి వస్తుందన్నారు.

వీడియో కింద ప్రజలు కామెంట్ల రూపంలో తిట్టిన తిట్టు తిట్టకుండా, మిమ్మల్ని తిట్టారని గుర్తు చేశారు. నాకు మాల, మాదిగ వర్గాలలో ఎంతోమంది స్నేహితులు ఉన్నారు. మీరు ఎవరినైతే రెచ్చగొట్టాలని చూస్తున్నారో, తెల్లారి లేస్తే నా నియోజకవర్గంలో నేను వారితోనే కలిసి తిరుగుతాను. ప్రతి కులంలో పనికిమాలిన వాళ్ళు 10 శాతం మంది ఉంటారని, అది రాజుల్లోనూ, మాల, మాదిగ వర్గాలలోను ఉంటారని దానికి ఎవరు మినహాయింపు కాదని పేర్కొన్నారు. మీరు ఎవరినైతే రెచ్చగొట్టాలని చూశారో, అదే జనం పెట్టిన కామెంట్స్ చూస్తే మీకే అర్థమవుతుంది. ఇప్పటికైనా నోటికొచ్చినట్లు మాట్లాడడం మానివేయాలని ప్రవీణ్ కుమార్ కు రఘురామకృష్ణం రాజు హితవు పలికారు.

### ఏదోరకంగా కులాలను విడదీసే ప్రయత్నం మానండి


ఏదోరకంగా కులాల మధ్య చిచ్చుపెట్టి విడదీసే ప్రయత్నం మానుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు రఘురామకృష్ణం రాజు హితవు పలికారు. పీవీ సునీల్ కుమార్, నువ్వు ప్రతిరోజు మాట్లాడుకుంటారా? అని ప్రశ్నించిన ఆయన, నన్ను కస్టడీలో చిత్రహింసలకు గురిచేయలేదని నీకు చెప్పాడా? అంటూ నిలదీశారు. చంద్రబాబు నాయుడుపై కులాల ప్రెషర్ పెడితే నేను బయట పడిపోతానని అంటూ చెప్పాడా? అంటూ నిలదీశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఏ మాత్రం ఇంటిగ్రిటీ ఉన్న నిజాలను మాట్లాడాలని డిమాండ్ చేశారు.

### ప్రజలకు నిజాలు తెలుసు

పీవీ సునీల్ కుమార్ గురించి నీకు ఏమి తెలుసు... ఎన్ని వందల కోట్ల రూపాయలు దోచుకున్నాడో తెలుసా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పీవీ సునీల్ కుమార్ గురించి నేను చెప్పడం కాదు. పీవీ సునీల్ కుమార్ భార్య తెలంగాణ హైకోర్టులో గృహహింస నేరం కింద కేసు దాఖలు చేసిందని గుర్తు చేశారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ పై అతడి భార్య గృహహింస నేరం కింద కేసు నమోదు చేసిందంటే, అంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. ఆ విషయం నీకు









**మహాకుంభమేళాలో పవిత్ర స్నానానికి ముందు మంత్రి లోకేష్, టీడీపీపీ నేత లావు కృష్ణదేవరాయలు, ఎంపి సీఎం రమేష్, బీటెక్ రవితో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు.**

తెలియదా అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను నిలదీశారు. పీవీ సునీల్ కుమార్ గురించి పిల్లను ఇచ్చిన మామ పెనమాక సుబ్బారావు తన అల్లుడు ఎంతో అవినీతిపరుడని, వందల కోట్లు దోచుకున్నాడని కేసు వేశారని గుర్తు చేశారు. ఈ కేసు ఇంకా ఏపీ హైకోర్టులో పెండింగ్ లో ఉన్నదని పేర్కొన్నారు. కేసు బెంచ్ పైకి రాకుండా సునీల్ కుమార్ మేనేజ్ చేస్తున్నారని పేర్కొన్న రఘురామకృష్ణం రాజు, ఎలా మేనేజ్ చేస్తున్నాడో అతనికే తెలియాలని, ఎందుకు ఇప్పటివరకు కేసు బెంచ్ పైకి రావడం లేదో నాకైతే తెలియదన్నారు. వయసులో పెద్దవాడైనప్పటికీ సుబ్బారావు, పీవీ సునీల్ కుమార్ వేధింపులు భరించలేక చనిపోయారన్నారు.

పీవీ సునీల్ కుమార్ తో ఇద్దరు పిల్లలను కన్న భార్యనే అతడిపై గృహహింస కేసు దాఖలు చేసిన తరువాత, నా అల్లుడు అంత లంచగొండి, దుర్మార్గుడు లేడని పిల్లనిచ్చిన మామే కోర్టులో కేసు దాఖలు చేశాక, ఇప్పుడు ఎవరిని మోసం చేయడానికి ప్రవీణ్ కుమార్, అతడిని వెనుకేసుకొస్తున్నారో చెప్పాలని నిలదీశారు.

### హైకోర్టుకు వెళ్ళమని సుప్రీం సూచిస్తే వెళ్లాను

కస్టోడియల్ టార్చర్ కేసుపై సుప్రీం కోర్టు సూచనల మేరకు రెండేళ్ల న్యాయపోరాటం అనంతరం, హైకోర్టు కు వెళ్ళమని సుప్రీం కోర్టు సూచిస్తేనే వెళ్లానని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు . సుప్రీం కోర్టు కేసు కొట్టి వేసిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కేసులో సిబిఐ ఎంక్వయిరీ గురించి అడిగాను. ఇంకా ఆ పిటిషన్ పెండింగ్ లోనే ఉంది. అయినా రాష్ట్రంలో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి ముఖ్యమంత్రి తానా అంటే పీవీ సునీల్ కుమార్ తందానా అన్నాడు. విజయ్ పాల్ అనే పనికిమాలిన అధికారికి, నన్ను కస్టోడియల్ టార్చర్ చేసిన అనంతరం, మరుసటి నెలలోనే పదవీ కాలాన్ని పొడిగించారు.

విజయ్ పాల్‌ని క్యాడర్ ఎస్పీ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉంది. అతడు కేవలం అడిషనల్ ఎస్పీ మాత్రమేనని అన్నారు. కస్టోడియల్ టార్చర్ జరిగిందన్న ఆధారాలతోనే సుప్రీం కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాతే నేను కేసు రిజిస్టర్ చేశాను. కంప్లైంట్ లో చాలా స్పష్టంగా పీవీ సునీల్ కుమార్ పాత్ర గురించి చెప్పాను. అయితే కంప్లైంట్ చదువుకోకుండానే, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పీవీ సునీల్ కుమార్ గురించి కంప్లైంట్ లో ఏమి చెప్పలేదని పేర్కొనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

### నిజమైన దళితులు మీ ట్రాప్ లో పడరు

నిజమైన దళితులు ఎవరు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పీవీ సునీల్ కుమార్ ట్రాప్‌లో పడరని రఘురామకృష్ణం రాజు స్పష్టం చేశారు. ఏదో నలుగురు పివి సునీల్ కుమార్ కిరాయి ఇచ్చి పోషించేవారు, రోడెక్కితే ఎక్కవచ్చునని, అంతేకానీ నిజమైన దళితులు ఎవరు ఈ అక్రమాన్ని సహించరని పేర్కొన్నారు.

### నేను మాట్లాడిన వీడియో లక్షల్లో చూస్తారు

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ ఛానల్లో మాట్లాడింది చూసేవారు తక్కువేనని, ఆ ఛానల్ సబ్ స్క్రైబర్లు వేలల్లోనే ఉన్నారని, నేను మాట్లాడే వీడియో లక్షలమంది చూస్తారని రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఆ ఛానెల్‌లో ప్రవీణ్ కుమార్ మాట్లాడిన వీడియో కొంతమంది స్నేహితులు నాకు పంపించారని, ఆ వీడియో చూసిన తర్వాత సమాధానం చెప్పడం నా బాధ్యతగా భావించి, మాట్లాడుతున్నట్టు తెలిపారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 18, ఫిబ్రవరి 2025

# ఏపీపై కేంద్రానికి ఫిర్యాదు చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాల వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలీమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## యువతిపై యాసిడ్ దాడి జరిగితే
# పవన్ ఎందుకు స్పందించలేదు?

- **స్థానిక సంస్థల్లో బలం లేకపోయినా బలవంతంగా దక్కించుకునే ప్రయత్నం**
- **ఎక్కడ చూసినా గంజాయే కనిపిస్తుంది**
- **ఆడబిడ్డపై యాసిడ్ దాడి జరిగితే హెూం మంత్రి మ్యూజికల్ నైట్ లో తరిస్తున్నారు**
- **తూర్పు గోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ**

**రాజమహేంద్రవరం:** ప్రస్తుత ప్రభుత్వంతో రాష్ట్రంలో పౌర సమాజానికి ముప్పు పొంచి ఉంది. ఫిర్యాదు చేసిన వ్యక్తులను ముద్దాయిలుగా మారుస్తున్నారు. చంద్రబాబు రాజకీయం అంతా కుట్ర కుతంత్రాలతో నుండి ఉంటుంది. స్థానిక సంస్థల్లో బలం లేకపోయినా బలవంతంగా దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నాయకులను కొనుగోలు చేస్తున్నారు.ప్రతిపక్షాలను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొనుగోలు రాజకీయాలకు చంద్రబాబే ప్రధాన నిదర్శనం. హైదరాబాదులో ఎమ్మెల్సీ ఎన్నికల కొనుగోలుకు సంబంధించి ఓటుకు నోటు కేసులో చంద్రబాబు రెడ్ హ్యాండెడ్గా దొరికారు. ఉమ్మడి రాజధాని 10 ఏళ్ళున్న రాత్రికి రాత్రే చంద్రబాబు వచ్చారు. తెలంగాణ నుంచి రావలసిన ఆస్తులు విలువ లక్షా పదివేల కోట్లు చంద్రబాబు వల్లే రాలేదు .

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోతుందని అనేక ఆరోపణ చేశారు. కేవలం అధికారం కోసం విష ప్రచారం చేశారు. గడచిన తొమ్మిది నెలల్లో లక్ష 43వేల కోట్లు అప్పులు చేశారు. తాను ప్రకటించిన నవరత్నాలను అమలు చేయలేదని ఏనాడు జగనన్న చెప్పలేదు.

అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా ఒక్క పథకం కూడా సజావుగా అమలు చేయలేకపోయారు. ఖజానాకు వస్తున్న ఆదాయం ఏం చేస్తున్నారో చంద్రబాబు చెప్పాల్సిన అవసరం ఉంది.


అధికారులకు వచ్చిన 100 రోజుల్లోనే గంజాయి నిర్మూలిస్తామన్నారు... ఇప్పుడు ఎక్కడ చూసినా గంజాయే కనిపిస్తుంది. రాష్ట్రంలో ఆడబిడ్డపై యాసిడ్ దాడి జరిగితే హెూం మంత్రి మ్యూజికల్ నైట్‌లో తరిస్తున్నారు

ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే సహించనన్న పవన్ కళ్యాణ్, యువతిపై యాసిడ్ దాడిజరిగితే ఎందుకు స్పందించలేదు? కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యా చారం జరగని రోజు అంటూ లేదు. ఇసుక అక్రమ రవాణా వల్ల వచ్చే ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళుతుంది? ఇసుక దోపిడీ జరగడానికి కారణం ప్రభుత్వమే. పర్యావరణాన్ని రక్షించాల్సిన ప్రభుత్వం దారుణంగా ఇసుక అక్రమాలకు పాల్పడుతుంది.

పోలవరం విషయంలో చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారు. పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే కనీసం ఎంపీల ద్వారా చంద్ర బాబు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయలేకపోయారు. అధికారం లోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఆస్తులు మాత్రమే పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగలేదు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

11


డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 18, ఫిబ్రవరి 2025||


## "దిల్ రూబా" సెకండ్ సింగిల్ 'హే జింగిలి..'

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" సెకండ్ సింగిల్ 'హే జింగిలి..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 18న సాయంత్రం 5.01 నిమిషాలకు 'హే జింగిలి..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన 'అగ్గిపుల్లె..' పాటకు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.

## శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ 'మదరాసి'




శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శివకార్తికేయన్ 'అమరన్'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్ గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది.

శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్ తో ఈ చిత్రం టైటిల్ 'మదరాసి'ని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడ పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హై-క్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ముగ్గురు సూపర్ స్టార్స్‌తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్

రశ్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో సాధిస్తున్న విజయాలు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఈ విజయాలతో బాలీవుడ్ హీరోయిన్స్ ను మించిన క్రేజ్ సొంతం చేసుకుంటోంది రశ్మిక. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకుంటూ హీరోయిన్ గా నెంబర్ వన్ పొజిషన్ కు వెళ్లింది. ఆమె రీసెంట్ గా మూడు బిగ్గెస్ట్ హిట్స్ దక్కించుకుంది. రణ్ బీర్ కపూర్ సరసన నటించిన యానిమల్, అల్లు అర్జున్ కు జోడీగా చేసిన పుష్ప 2, వికీ కౌశల్ తో కలిసి నటించిన ఛావా ఘన విజయాలు సాధించాయి. ఈ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది రశ్మిక మందన్న. ముగ్గురు స్టార్ హీరోలతో మూడు బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన రశ్మికకు సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ సక్సెస్ లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రశ్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతో తో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీలో నటిస్తోంది.



## 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తండేల్

యువ సామ్రాట్ నాగ చైతన్య లేటెస్ట్ సెన్సేషన్ 'తండేల్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. 100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరైన అతని మొదటి చిత్రంగా నిలిచింది. చందూ మొండేటి దర్శకత్వం వహించి, సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన 'తండేల్' నాగ చైతన్యకు బిగ్గెస్ట్ హిట్. ఫిబ్రవరిలో ఆఫ్-సీజన్ విడుదలైనప్పటికీ, ఆదివారాలు తప్ప, పెద్ద సెలవులు లేనప్పటికీ, ఈ చిత్రం ఫుట్ ఫాల్స్ అద్భుతంగా వున్నాయి. అలాగే ఈ చిత్రం హెచ్‌డి వెర్షన్ విడుదలైన మొదటి రోజే లీక్ అయినప్పుడు పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్ లో చేరడం మామూలు విషయం కాదు.

తండేల్ ఇప్పుడు బిగ్ మైల్ స్టోన్‌ని దాటింది, సెకండ్ వీక్ ముగియకముందే, ఓవర్సీస్ ఎర్నింగ్‌లో $1 మిలియన్ దాటింది. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా వసూలు సాధించింది. ఈ చిత్రం డొమస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్ కు లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్‌ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది. నాగ చైతన్య ఈ ప్రాజెక్ట్ కోసం అహర్నిశలు కష్టపడ్డారు, పాత్ర కోసం కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. తండేల్ విజయం అక్కినేని అభిమానులకు గొప్ప ఆనందాన్ని తెచ్చిపెట్టింది, తమ అభిమాన హీరో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించడం చూసి వారు సంతోషిస్తున్నారు.





## 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' పెద్ద హిట్ కాబోతోంది

### - డైరెక్టర్ హరీష్ శంకర్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. AGS ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబోలో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఓరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు డైరెక్టర్ హరీష్ శంకర్, సాయి రాజేష్, కిషోర్ తిరుమల వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. 'తెలుగులో ప్రదీప్ రంగనాథన్ అద్భుతంగా మాట్లాడారు. ఒకసారి హీరోని మనం సొంతం చేసుకుంటే.. ఆ హీరో ఏం చేసినా మనకు చాలా నచ్చేస్తుంది. ఇప్పుడు ప్రదీప్ అలాంటి ఇమేజ్‌ను ఇక్కడ సొంతం చేసుకున్నారు. ఇక ప్రదీప్‌ని సినిమా సినిమాకి గ్యాప్ ఇవ్వొద్దని కోరుకుంటున్నాను. అశ్వత్ మారిముత్తు అద్భుతమైన దర్శకుడు. ట్రైలర్ కట్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందనిపిస్తోంది. తెలుగులో మైత్రి మూవీ మేకర్స్ ఓ బ్రాండ్. టాలెంట్ హంట్‌లో మైత్రి రవి చాలా ముందుంటారు. తెలుగులో మైత్రి ఎలానో.. తమిళంలో ఏజీఎస్ అలా ఉంటుంది. ఎప్పుడూ కొత్త కంటెంట్, కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తుంటారు. ఎస్ కే ఎన్ మాట్లాడిన తరువాత మనం మాట్లాడటానికి ఏం ఉండదు. ఈ సినిమాకు తెలుగు డైలాగ్స్ బాగా రాశారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రాన్ని నేను ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తాను. ఈ మూవీని అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు. చిత్ర దర్శకుడు అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ.. 'తెలుగు ఆడియెన్స్ నిన్ను ఎక్కువగా ప్రేమిస్తారు.. నువ్వు తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నించు అని ప్రదీప్‌కు చెప్పాను. ఆయన ఈవెంట్‌లో అద్భుతంగా మాట్లాడారు. అలాంటి డెడికేషన్ ఉంది కాబట్టే ప్రదీప్ ఈ స్థాయికి వచ్చాడు. ఏజీఎస్ అనేది నాకు హోం బ్యానర్. నెక్ట్స్ చిత్రాన్ని వాళ్ల బ్యానర్‌లోనే చేస్తున్నాను. నాకు వెన్నంటే ఉండి నన్ను నడిపించింది ఏజీఎస్ బ్యానర్. బేబీ ఫస్ట్ హాఫ్ చూసే సాయి రాజష్‌కు ఫోన్ చేశాను. హరీష్ శంకర్ చేసిన సినిమాలన్నీ నాకు ఇష్టం. ఎస్ కే ఎన్ సినిమాల్ని అద్భుతంగా పబ్లిసిటీ చేస్తారు. మైత్రి బ్యానర్లో పని చేయాలని ప్రతీ ఒక్క టెక్నీషియన్ కోరుకుంటారు. కయాదు చక్కగా నటించారు. అనుపమ అద్భుతమైన నటి. ఆమె తమిళ్, తెలుగులో డబ్బింగ్ చెప్పారు.

## సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్దమైన W/O అనిర్వేష్



గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్ , కిరీటి , సాయి ప్రసన్న ,సాయి కిరణ్ , నజియా ఖాన్ , అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయింది. చిత్రం చూసిన సెన్సార్ సభ్యులు దర్శకుడు ప్రతిభను ప్రశంసించారు. దర్శకుడు గంగ సప్తశిఖర కొత్త తరహా స్క్రీన్ ప్లే తో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించారు సీనియర్ రైటర్ బాబీ కెఎస్ఆర్. విభిన్న పాత్రలలో ప్రేక్షకులకు దగ్గరవుతున్న జబర్దస్త్ రాంప్రసాద్ హీరోగా ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందని చిత్ర బృందం ఆశిస్తుంది. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసింది. వి ఆర్ కె నాయుడు కెమెరామెన్ గా తన ప్రతిభను చూపించారు. అతి త్వరలో రిలీజ్ కానున్న ఈ చిత్రాన్ని ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144